# సూర్య

3rd ANNIVERSARY CELEBRATIONS

సూర్య జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 27 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 300/ పేజీలు : 8 / వెల : రూ.5/-


### జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై సీఎంతో

# చర్చించి నిర్ణయం

- మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎందుకు పట్టుకోవట్లేదు..
- వారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు
- పోలీసులను వారి పనులను చేసుకోనివ్వండి.. నా పని నేను చేస్తా..
- హోం శాఖ, శాంతి భద్రతలు నా పరిధిలో లేవు
- నేనేం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి..
- మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను
- గత ప్రభుత్వంలో బాధ్యత, జవాబుదారీతనం, పారదర్శకత లేవు
- ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం : డిప్యూటీ సీఎం పవన్



అదానీ వ్యవహారంలో ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు.

**ఢిల్లీ:** జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. హోంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని చెప్పారు. ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన అనంతర మీడియాతో ఆయన మాట్లాడారు. "మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎందుకు పట్టుకోవట్లేదని మీడియా అడుగుతోంది. వారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పోలీసులను వారి పనులను చేసుకోనివ్వండి.. నా పని నేను చేస్తా. హోం శాఖ, శాంతి భద్రతలు నా పరిధిలో లేవు. నేనేం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను. గత ప్రభుత్వంలో బాధ్యత, జవాబుదారీతనం, పారదర్శకత లేవు" అని పవన్

..2వ పేజీలో

### ఈవీఎంలు మాకొద్దు..

## బ్యాలెట్ పేపర్లే కావాలి

**ఖర్గే కీలక వ్యాఖ్యలు**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు ఈవీఎంలు వద్దని.. బ్యాలెట్ పేపర్లే కావాలని వ్యాఖ్యానించారు.



..2వ పేజీలో

## గెలిస్తే ఈవీఎంలు మంచివి..

# ఓడితే ట్యాంపరింగా?


ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఓటింగ్ తీసుకురావాలంటూ కేఏ పాల్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

**: సుప్రీంకోర్టు**

- ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలి
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు
- ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది
- విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారు, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుంది
- ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపణలు
- ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది
- ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు
- ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు
- బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?



**ఢిల్లీ:** ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. "ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?" అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.



### ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ

# ఉపఎన్నికలకు షెడ్యూల్

**డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల కానుంది**

- నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10ని తుది గడువుగా ఈసీ నిర్ణయించింది
- డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ వరకు ఉపసంహరణ
- డిసెంబర్ 20న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- అదే రోజు 5 గంటల నుంచి లెక్కింపు ఉంటుంది

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మూడు, ఒడిశా, బెంగాల్, హరియాణా రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10ని తుది గడువుగా ఈసీ నిర్ణయించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ వరకు ఉపసంహరణకు ఈసీ అవకాశం

..2వ పేజీలో



# వామ్మో..! తుఫాన్ గండం

- ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు..
- నవంబర్ 27న మరింత బలపడి తుఫానుగా మారే అవకాశం ఉంది
- దక్షిణ కోస్తాలో నవంబర్ 29 వరకు చాలా చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం
- నవంబర్ 27 నుంచి 29 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు..

ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 27న మరింత బలపడి తుఫానుగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత రెండు రోజులలో ఉత్తర వాయవ్య దిశగా శ్రీలంక తీరాన్ని తాకుతూ తమిళనాడు తీరం వైపు ప్రయాణించే అవకాశముంది.

నైరుతి బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న తూర్పు ఈక్వటోరియల్ హిందూ మహాసముద్రంపై ఏర్పడిన వాయుగుండం గడిచిన 6 గంటల్లో.. గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ప్రస్తుతానికి నైరుతి బంగాళాఖాతంపై కేంద్రీకృతమై ట్రింకోమలీకి దక్షిణ ఆగ్నేయంగా 340 కిమీ, నాగపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 630 కిమీ, పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 750 కిమీ.. చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 830 కిమీ దూరంలో ఉంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 27న మరింత బలపడి తుఫానుగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత రెండు రోజులలో ఉత్తర వాయవ్య దిశగా శ్రీలంక తీరాన్ని తాకుతూ తమిళనాడు తీరం వైపు ప్రయాణించే అవకాశముంది. దీని ప్రభావంతో

..2వ పేజీలో

### సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది...

# రాజ్యాంగ లక్ష్యం..!!


భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని.. ఇవాళ పవిత్ర, విశిష్టమైన రోజని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దది

### రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు

అధికార దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ఉల్లంఘనే. రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

- భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ఊహించి రాజ్యాంగం రచించారు
- రాజ్యాంగ పరిషత్‌లో తెలుగు వాళ్లు ప్రధాన పాత్ర పోషించారు
- ఓటు హక్కు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నాం
- దీనిని దుర్వినియోగం చేసిన నేతలకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెబుతున్నారు
- ప్రాథమిక హక్కులను కూడా గతంలో ఎలా కాలరాశారో చూశాం..
- అధికార దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ఉల్లంఘనే...
- రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




**అమరావతి:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని.. ఇవాళ పవిత్ర, విశిష్టమైన రోజని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ఊహించి రాజ్యాంగం రచించారు. రాజ్యాంగ పరిషత్‌లో తెలుగు వాళ్లు ప్రధాన పాత్ర పోషించారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యంగ లక్ష్యం. ఓటు హక్కు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నాం. దీనిని దుర్వినియోగం చేసిన నేతలకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెబుతున్నారు. ప్రాథమిక హక్కులను కూడా గతంలో ఎలా కాలరాశారో చూశాం.

సూర్య
బుధవారం 27 నవంబర్, 2024

# ఈ లక్షణాలు కనిపించినా.. మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే!

**శరీరంలో ముఖ్యమైన భాగాల్లో కిడ్నీలు కూడా ఒకటి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే శరీరంలో చక్కగా పని చేస్తుంది. లేదంటే ప్రాణాల మీదకే పని వస్తుంది. కిడ్నీలు ఇన్ఫెక్షన్‌కు గురైతే ముందుగానే శరీరంలో కొన్ని రకాల లక్షణాలు బయట పడతాయి..**

ప్రస్తుత కాలంలో ఎంతో మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న వయసులోనే ఎంతో మంది కిడ్నీల ఇన్ఫెక్షన్లతో బాధ పడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారం తినడం వల్ల, లైఫ్ స్టైల్ విధానం కారణంగా చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత కాలంలో ఎంతో మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న వయసులోనే ఎంతో మంది కిడ్నీల ఇన్ఫెక్షన్లతో బాధ పడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారం తినడం వల్ల, లైఫ్ స్టైల్ విధానం కారణంగా చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కిడ్నీలు పాడైపోవడం ఆ ఎఫెక్ట్ మొత్తం శరీరంపై పడుతుంది. ఆహారాన్ని ఫిల్టర్ చేసి.. మలినాలను బయటకు పంపించడంలో మూత్ర పిండాలు ఎంతో చక్కగా పని చేస్తాయి. మూత్ర పిండాలు ఆరోగ్యంగా పని చేయాలంటే నీరు మాత్రమే తాగితే సరిపోదు. కిడ్నీలు పాడైపోవడం ఆ ఎఫెక్ట్ మొత్తం శరీరంపై పడుతుంది. ఆహారాన్ని ఫిల్టర్ చేసి.. మలినాలను బయటకు పంపించడంలో మూత్ర పిండాలు ఎంతో చక్కగా పని చేస్తాయి. మూత్ర పిండాలు ఆరోగ్యంగా పని చేయాలంటే నీరు మాత్రమే తాగితే సరిపోదు. కిడ్నీలు పాడైపోతే ప్రాణాలికే ప్రమాదం. అందుకే ఎప్పటికప్పుడు వ్యాధి లక్షణాలను



ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. కిడ్నీల ఇన్ఫెక్షన్‌కు గురైనా, పాడైన శరీరంలో ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కిడ్నీలు పాడైపోతే ప్రాణాలికే ప్రమాదం. అందుకే ఎప్పటికప్పుడు వ్యాధి లక్షణాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. కిడ్నీల ఇన్ఫెక్షన్‌కు గురైనా, పాడైన శరీరంలో ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఉదయం పూట వికారంగా ఉండటం, తరచూ వాంతులు అవడం, నూరగతో కూడిన మూత్రం రావడం, మూత్రం వెంట రక్తం కారడం, వెన్ను నొప్పి తీవ్రంగా రావడం, పొత్తి కడుపులో నొప్పి తీవ్రంగా తరచూ వస్తే మాత్రం వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. ఉదయం పూట వికారంగా ఉండటం, తరచూ వాంతులు అవడం, నూరగతో కూడిన మూత్రం రావడం, మూత్రం వెంట రక్తం కారడం, వెన్ను నొప్పి తీవ్రంగా రావడం, పొత్తి కడుపులో నొప్పి తీవ్రంగా తరచూ వస్తే మాత్రం వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. అంతే కాకుండా కళ్లు తిరగడం, కళ్ల చుట్టూ, కాళ్ల చుట్టూ వాపులు కనిపించడం కూడా కిడ్నీల సమస్యలు రావడానికి ముందు కనిపించే లక్షణాల్లో ఇవి కూడా ఉంటాయి. కాబట్టి కిడ్నీలు ఆరోగ్యంగా పని చేయాలంటే.. పెరుగు, కొత్తిమీర, పసుపు, బెర్రీస్, గుమ్మడి గింజలు వంటివి తీసుకోవాలి. (%చీూజు%: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.) అంతే కాకుండా కళ్లు తిరగడం, కళ్ల చుట్టూ, కాళ్ల చుట్టూ వాపులు కనిపించడం కూడా కిడ్నీల సమస్యలు రావడానికి ముందు కనిపించే లక్షణాల్లో ఇవి కూడా ఉంటాయి. కాబట్టి కిడ్నీలు ఆరోగ్యంగా పని చేయాలంటే.. పెరుగు, కొత్తిమీర, పసుపు, బెర్రీస్, గుమ్మడి గింజలు వంటివి తీసుకోవాలి. (%చీూజు%: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.)

### జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై

## సీఎంతో చర్చించి నిర్ణయం

**(మొదటిపేజి తరువాయి)** విమర్శించారు. అంతకుముందు కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్‌తో పవన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో పర్యాటకానికి సంబంధించి కొన్ని అంశాలను షెకావత్ వద్ద ప్రస్తావించినట్లు తెలిపారు. టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక వర్సిటీ వంటి 7 అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. వీటికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలకు సంబంధించిన పలు అంశాల తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్నారు.

### ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ

## ఉపఎన్నికలకు షెడ్యూల్

**(మొదటిపేజి తరువాయి)** కల్పించింది. డిసెంబర్ 20న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.. అదే రోజు 5 గంటల నుంచి లెక్కింపు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్యల రాజీనామాతో ఉప ఎన్నికల అనివార్యం అయింది.


### ఈవీఎంలు మాకొద్దు..

## బ్యాలెట్ పేపర్లే కావాలి

**ఖర్గే కీలక వ్యాఖ్యలు**

**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు ఈవీఎంలు వద్దని.. బ్యాలెట్ పేపర్లే కావాలని వ్యాఖ్యానించారు.**

**దిల్లీ:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు వద్దని.. బ్యాలెట్ పేపర్లే తాము కోరుకుంటున్నామన్నారు.



మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దేశంలో ఐక్యత కావాలంటే విద్వేషాలను విస్తరించడం మానుకోవాలని భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన 'సంవిధాన్ రక్షక్ అభియాన్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బ్యాలెట్ పేపర్‌కు తిరిగి వచ్చేందుకు భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కొందరు రాజ్యాంగాన్ని పొగిడి, దానికి నమస్కరించి భక్తిని ప్రదర్శిస్తుంటారని, లోపల మాత్రం రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారన్నారు. ఈ యాత్రలో ఆయనతో పాటు సమాజంలోని అన్నివర్గాల ప్రజలు కదిలివచ్చారని తెలిపారు.

## తెలంగాణలో గజగజ వణికిస్తున్న చలి..

**నవంబర్‌లోనే రికార్డ్ స్థాయికి అత్యల్ప ఉష్ణోగ్రతలు..!**

**గత కొన్ని రోజులుగా చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఉదయం, సాయంత్రం చలి గాలులకు జనం ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు.**

డిసెంబర్‌లో వణికించే చలి.. ముందస్తుగానే టచ్ చేసి చంపేస్తోంది. ఓ రేంజ్‌లో పంజా విసురుతూ వామ్మో అనేలా షేక్ చేస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్



జిల్లాలను చలి చంపేస్తోంది. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఉదయం, సాయంత్రం చలి గాలులకు జనం ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని కోహీర్‌లో చలి తీవ్రత కొనసాగుతోంది. సోమవారం రికార్డ్ స్థాయిలో ఏకంగా 8.8 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోకెల్లా అతితక్కువ ఉష్ణాగ్రతలు నమోదవుతున్న మండలాల్లో కోహీర్ రెండో స్థానంలో ఉంది..ఇక్కడ పెద్ద పెద్ద కొండలు.. చుట్టూ దట్టమైన అడవి ఉండడంతో చలి తీవ్రత పెరుగుతుంది. మొదటి స్థానంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ) మండలంలో ఇటీవల 8.3 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. అలాగే న్యాల్ కల్ లో 9.6 డిగ్రీలు, కంగ్టిలో 9.8 డిగ్రీలు, గుమ్మడిదల మండలం నల్లవెల్లిలో 10 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో వాతావరణశాఖ ఈ మూడు చోట్ల అరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల నుంచి 4 డిగ్రీల మధ్య నమోదైతే వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తుంది. 4 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైతే రెడ్ అలర్ట్ ప్రకటిస్తుంది..ఒక్క అమీన్‌పూర్‌లో మాత్రం కనిష్ట ఉష్ణోగ్రత 17.2 డిగ్రీలు ఉండగా మిగిలిన చోట్ల 10 డిగ్రీల నుంచి 14.6 డిగ్రీలలోపే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. సంగారెడ్డి జిల్లాలో ఉష్ణోగ్రతలు అతితక్కువగా నమోదవుతుండటంతో చలికి జనం వణికిపోతున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే చలి పులి పంజా విసురుతోంది.సాయంత్రం వేళల్లో చలి తీవ్రత మరింత పెరుగుతోంది..అత్యల్ప ఉష్ణోగ్ర తలు నమోదవుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి ముఖ్యంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. వృద్ధులు వేడి వేడిగా సరైన ఆహారం తీసుకుంటూ పూర్తిగా కప్పి ఉంచేలా వస్త్రాలను ధరించాలని సూచించారు. చిన్నారులను కూడా చలిగాలులకు బయట తిప్పవద్దన్నారు. ఈ క్రమంలోనే ఎక్కువ రోజులు జలుబు, ఫ్లూ, ముక్కు నుంచి రక్తం రావటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. చలి గాలుల్లో ఆరుబయట పనిచేసే కార్మికులు, ఇల్లు లేక వీధుల్లో ఉండే నిరాశ్రయులు జాగ్రత్తగా ఉండాలన్నారు. శ్వాసకోశ సంబందిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు.

## పుత్రికోత్సాహం అంటే ఇదే సుమా..

**తండ్రి హమాలీ..అదే జిసిసిలో ఆఫీసర్‌గా కూతురు ఎంపిక**

**తండ్రి భుజాలపై నుండి ప్రతిబిడ్డ లోకాన్ని చూస్తుంది..కొందరే తండ్రి భుజాలపైనున్న బరువును చూస్తారు..తండ్రి కష్టం, తల్లి ఆశయం ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచి, ఐఏఎస్ లక్ష్యంగా సాగుతోంది..హమాలీ కూతురు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు భోగి సత్యం, రమణ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. ఒక కుమార్తె కే అమ్మో అనుకునే ఈ రోజుల్లో..వరుసగా ముగ్గురు కుమార్తెలు కలిగిన



అధైర్య పడకుండా తన కుమార్తెలను..కొడుకు కంటే మిన్నగా పెంచారు తల్లితండ్రులు. దీంతో భోగి సత్యం దంపతుల మొదటి కుమార్తె సమ్మక్క ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది. ఇరుగుపొరుగు వారితోనే కాదు స్వగ్రామంలోనే అందరితో శభాష్ అనిపించుకుంది. ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించటానికే ఏళ్లకు తరబడి కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందుతూ ఇంటికి దూరమై అటు శారీరకంగా మానసికంగా కృంగిపోతున్న యువతకు స్ఫూర్తిని నింపుతూ ఇంటి దగ్గరే గదినే తన ప్రయోగశాల చేసుకొని మొక్కవోని దీక్షతో ఒక క్రమబద్ధమైన ప్రిపరేషన్ తో ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అటు కన్న తల్లితండ్రులకు సొంత ఊరికి పేరు తెచ్చేలా ముందుకు సాగుతోంది హమాలి బిడ్డ సమ్మక్క. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రానికి చెందిన భోగి సమ్మక్క బాల్యం అంతా దమ్మపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి వరకు విద్యను అభ్యసించింది. అనంతరం అశ్వరావుపేట పట్టణంలోని వీకేడివిఎస్ రాజు కళాశాలలో డిగ్రీ వరకు విద్యను అభ్యసించింది. అనంతరం పీజీ ఎంట్రన్స్ లో ఫ్రీ సీట్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో ఎం ఎ ఇంగ్లీష్ లో పీజీ పూర్తి చేసింది. అనంతరం స్వగ్రామానికి చేరుకున్న సమ్మక్క, అమ్మమ్మ జయలక్ష్మి ఇంటివద్దనే ఒక ప్రత్యేక గదిని ఏర్పాటు చేసుకొని క్రమం తప్పకుండా తన దినచర్యను పాటిస్తూ, తన లక్ష్యం వైపు ముందుకు సాగుతుంది. గత ఏడాది అక్టోబర్లో విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో మొదటి ప్రయత్నంలోనే ఓపెన్ క్యాటగిరి లోనే సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించింది సమ్మక్క. అయితే తన లక్ష్యం ఐఏఎస్ కావడంతో కానిస్టేబుల్ గా వెళ్లేందుకు సిద్ధపడలేదు. తల్లిదండ్రు ప్రోత్సాహంతో ఇంటి వద్దనే ఉంటూ ఈనెల 14న విడుదల చేసిన గ్రూప్ ఫోర్ ఫలితాలలో తండ్రి పనిచేస్తున్న జిసిసి గిరిజన సహకార సంస్థలోని జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సంపాదించి తండ్రి పనిచేస్తున్న కార్యాలయంలోనే ఆఫీసర్ గా మారి అందరి చేత శభాష్ అనిపించుకుంది.

## సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు..

**బయటపడ్డ స్టన్నింగ్ విషయాలు !!**

**తెలంగాణ సర్కారు రాష్ట్రంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్ పెట్టింది. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు.**

రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయట



పడ్డాయి. ఈ ఏడాది విద్యా సంవ త్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యా శాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరెంట్స్ మొగ్గు చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు.

**వివరాలు ఇలా:**

ఒక్కరే స్టూడెంట్ ఉన్న హైస్కూళ్లు %-% 53, పనిచేసే టీచర్లు 51
ఇద్దరు స్టూడెంట్స్ ఉన్న హైస్కూళ్లు 142, పనిచేసే టీచర్లు 128
పది వరకూ పిల్లలున్న హై స్కూళ్లు 9, పని చేసే టీచర్లు 45

రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్లు 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళ్లున్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్?లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్?రోల్?మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

### బహిరంగ విచారణలో ప్రమాణం చేసి..

## అబద్ధం ఎలా చెబుతారు?

**: కమిషన్ ఆగ్రహం**

**సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు.**

**హైదరాబాద్:** సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

# వామ్మో..! తుఫాన్ గండం..


**(మొదటిపేజి తరువాయి)** దక్షిణ కోస్తాలో నవంబర్ 26 నుంచి 29 వరకు చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. నవంబర్ 27 నుంచి 29 వరకు మత్స్యకారులు పశ్చిమ మధ్య బంగాళాఖాతం సముద్రంలోకి వేటకు వెళ్లరాదని సూచించారు.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- ఈరోజు :-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రేపు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే



అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**ఎల్లుండి :-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమ:- ఈరోజు :-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రేపు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**ఎల్లుండి :-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక

# విధానాలను ప్రతికటిద్దాం

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**చర్ల నవంబర్26 సూర్య న్యూస్:** బిజెపి ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్



అన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విధానాల నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని సౌలంబన తాకట్టు పెడుతుందని నిత్యం స్వదేశీ జపం చేసి విదేశీ సంస్థలకు సాగిలం పడుతుందని మన జాతీయ వనరులను సంపదను లూటీ చేస్తున్నదని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని 2016లో పార్లమెంట్లో కనీసం రైతులకు మద్దతు ధర హామీ ఇంతవరకు పూసే లేదని రైతుల డిమాండ్ ప్రకారం(సి-50) పెట్టుబడి ఖర్చు బోనస్ ఇవ్వాలని అన్నారు సామాన్యులకు ఆర్థిక భారాలు మోపుతూ పెట్టుబడిదారులు కార్పోరేటి కరణ చేస్తూ బడా వ్యాపార సంస్థలకు రాయితీలు ఇస్తూ చిన్న సంస్థలను మూతపడేలా చేస్తున్నాయని ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం చేస్తూ చేస్తున్నాయని బొగ్గు వేలం ప్రక్రియను తీసుకొస్తున్నదని కార్మికుల హక్కులతో కాపాడుకున్న 29 కార్మిక చట్టాలను విభజిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ అవుట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అటవీ హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలని అటవీ మైనింగ్ చట్టాలను సవరణ నిబంధనలను ఉపసంహరించుకోవాలని పని భద్రత కల్పించాలని ఇలా అనేక కార్మిక హక్కులు చట్టాలను రైతులు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాలాజీ ఐద్వా నాయకురాలు సమ్మక్క వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సారోను గిరిజన సంఘం నాయకులు వరలక్ష్మి, నాగమణి, చిట్టిబాబు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## జనాభతో సంబంధం లేకుండా మినీ అంగన్వాడీ సెంటర్లను

# మెయిన్ సెంటర్లుగా మార్చాలి

**కుక్కునూరు నవంబర్ 26 సూర్య న్యూస్ :** అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని




డిమాండ్ చేశారు. మంగళవారం నాడు అంగన్వాడీ మినీ వర్కర్ల సమావేశం బాడీస సుజాత అధ్యక్షతన సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, పేద గర్భిని బాలింతలకు, పౌష్టికాహారం అందిస్తూ నిరంతరం విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు చాలి చాలని జీతాలు,పని ఒత్తిడితో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. మండలం లో 30కి పైగా మినీ అంగన్వాడీ సెంటర్లో కార్యకర్తలుగా అంగన్వాడీలు పని చేస్తున్నారు, ఏక కాలంలో మెయిన్ సెంటర్లో ఇద్దరు చేసే పని మినీ సెంటర్లో ఒక్కరే చేస్తున్నారు అని, వారికి పని భారం అవుతుందని, అన్నారు. గత ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న యాప్ లను రద్దు చేసి ఒకటే యాప్ చేసి, వేతనాలు పెంచి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తాము అని చెప్పారు అని కానీ సమస్యలు పరిష్కరించలేదని ఈ ప్రభుత్వం హామీ ఇచారు అని ఆ హామీని అమలు చేయాలని అన్నారు. జనాభతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క మినీ సెంటర్ ను మెయిన్ సెంటర్ గా మార్చాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఎన్ని సంవత్సరాలు అయిన జనాభా ప్రస్తుతం ఉన్న గ్రామాల్లో పెరిగే అవకాశం ఉండకపోవచ్చు అని కావున జనాభతో సంబంధం లేకుండా మెయిన్ చెయ్యాలని, అంగన్వాడీ సెంటర్లుకు గ్యాస్ ప్రభుత్వమే సప్లై చెయ్యాలని, సెంటర్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి పాముల అన్నపూర్ణ, అంగన్వాడీలు మంగ,భవాని, వందన, నాగమణి, సుజాత, పున్నమ్మ,రాధ,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం

# స్వచ్ఛందంగా విడనాడాలి

**డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్**

**చల్లపల్లి నవంబర్ 26 సూర్య న్యూస్** ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఆపివేయాలని స్వచ్ఛ చల్లపల్లి రథసారధి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ కోరారు గత పది సంవత్సరాల పైబడి దేశంలో ఎక్కడ జరగని



స్వచ్ఛభారత్ చల్లపల్లిలో కొనసాగు తుంది అప్పటినుండి నేటి వరకు విశ్రాంతి లేకుండా స్వచ్ఛ సైనికులు చల్లపల్లిని సుందర చల్ల పల్లి గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు ఈ నేపథ్యంలో ఎందరో ప్రముఖులు దేశ విదేశాలలో ఉన్న మన ప్రాంత వాసులు ప్రజాప్రతినిధులు సైతం చల్లపల్లికి తరలివచ్చి చల్లపల్లిలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ ను పరిశీలించి ప్రశంసాల వర్షం కురిపించారు అంతేకాకుండా సినీ ప్రముఖులు కూడా చల్లపల్లికి రావడం ఇక్కడ జరుగుతున్న స్వచ్ఛభారత్నం స్వయంగా పరిశీలించి వారు కూడా స్వచ్ఛ సైనికులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావడం జరిగింది అంతేకాకుండా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గురువారెడ్డి డాక్టర్ గోపాలం శివన్నారాయణ లాంటి ప్రముఖులు కూడా చల్లపల్లికి విచ్చేసి స్వచ్ఛ చల్లపల్లి సాధన కొరకు జరుగుతున్న పోరాటానికి వారు తమ వంతు సహకారం అందించడమే కాకుండా వారు కూడా స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో భాగస్వాములై ఆదర్శంగా నిలిచారు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి పూర్తి సహకారం ప్రోత్సాహం అందించి స్వచ్ఛ సైనికులలో ఉత్తేజాన్ని నింపారు ఆయన స్వచ్ఛ సైనికులు చేస్తున్న సేవా పోరాటానికి నేనున్నానంటూ ప్రోత్సహించారు మండలి బుద్ధ ప్రసాద్ అందించిన ప్రోత్సాహమే నేడు స్వచ్ఛ సుందర చల్లపల్లి దేశ విదేశాలలో సైతం గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా ఇక్కడ స్వచ్ఛ సుందర చల్లపల్లి నినాదం ఢిల్లీకి పాకింది చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఇటీవల ఢిల్లీలో అవార్డు కూడా అందుకున్నారు ఇది మన ప్రాంత వాసులందరికీ ఎంతో గర్వకారణం ఇలా ఎన్నెన్నో అవార్డులు ప్రశంసాలు స్వచ్ఛ సల్లపల్లి అందుకుంటూ ముందుకు సాగుతుండగా ఆనాడు డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ డాక్టర్ పద్మావతి ల ఆధ్వర్యంలో స్వచ్ఛ సైనికులు వేసిన అడుగు మరింత ముందుకు సాగుతూ నేటికీ కొనసాగుతుంది అందులో భాగంగానే మంగళవారం స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు విజయవాడ రోడ్డులో శ్రమదానం చేశారు పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థములను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**పెదన నవంబర్ 26 సూర్య న్యూస్:** దేశ ప్రజలందరూ న్యాయం, స్వేచ్ఛాయుత, సమానత్వం హక్కులు కలిగి జీవించే విధంగా రూపొందించిన 75వ రాజ్యాంగఆమోద దినోత్సవం ను మంగళవారంఘనంగా జరుపుకున్నారు. బల్లిపర్రు లోనే అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము పార్టీ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి రాము మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించారని ఆయన అన్నారు. రాజ్యాంగ రూప కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసినివాళులర్పించారు. ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం గొప్పదన్నారు మన రాజ్యాంగాన్ని పలు దేశాల్లో ఆదర్శంగాస్ఫూర్తిగా తీసు కుంటున్నాయి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అట్టడుగునున్న ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన భిక్ష అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను కేంద్ర ప్రభుత్వం



అమలు చేస్తే దేశంలో పేదరిక నిర్మూలన పెదన నియోజకవర్గం లోని గూడూరు , పెదన, బంటుమిల్లి, కృత్తివెన్ను, పెదన పట్టణం లలో ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నివాళులర్పించిన అనంతరం కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. వైయస్ఆర్సీపీ, తెలుగుదేశం, జనసేన, పార్టీ కార్యాలయాల్లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పెదన మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎం గోపాలరావు కార్యాల సిబ్బంది కౌన్సిలర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గూడూరు మండలంలో ఎంపీపీ సంఘం మధుసూదన్ రావు సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు. పెదన మండలంకార్యాలయంలో జయరాం, ఎంపీపీ వాణి అచ్యుతరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బంటుమిల్లి మండలంలో ఎంపీపీ వెలివేలు చినబాబు ,ఎంపీడీవో, సిబ్బంది ఎంపిటిసిలు, కృత్తివెన్ను మండలంలో ఎంపీపీ కూన సాని ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్ రావు కార్యాలయ సిబ్బంది మండల తాసిల్దార్ కార్యాలయంలోనూ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**చిలమత్తూరు (రూరల్), నవంబర్ 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గ్రంథాలయం నందు భారత రాజ్యాంగ దినోత్సవమును పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి ఆర్



మల్లికార్జున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడమైనది.గ్రంథాలయ అధికారి మల్లికార్జున భారత రాజ్యాంగ పీఠికను పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ పీఠిక ఆమోదించగా 26 జనవరి 1950 న అమల్లోకి వచ్చింది అని అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది దేశాన్ని ఓకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనది అని రాజ్యాంగాన్ని ఆమోదించిన 75ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ మల్లికార్జున బి.నాగేంద్ర ,శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం నాగలక్ష్మి , సీసీ అశ్వతప్ప,మరియు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

## చెంచుగూడెంల ప్రజల జీవితాల్లో....

## వెలుగులు నింపిన ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల నవంబర్ 26సూర్య న్యూస్ :** నీటిముంపు భాదిత చెంచు గూడెంల 44 ఏళ్ల చీకటిని తరిమెందుకు నిధులు మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి,నంద్యాల జిల్లా కేంద్రానికి




100 కిలోమీటర్లు దూరం కృష్ణానది ఒడ్డున నల్లమల అరణ్యంలో క్రూర మృగాలు విషసర్పాల మధ్య కనీసవసతులు కరువై జీవిస్తున్న అడవి బిడ్డలు గిరిజనతెగ చెంచులకు తానున్నానని భరోసా ఇస్తూ కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం జానాలగూడెం బలపాలతిప్ప చెంచుగూడెంలకు తారురోడ్డు నిర్మాణం కోసం రూ. 4.40 కోట్లు,అడవిలో 7.10 కిలోమీటర్లు దూరం తారురోడ్డు వాటి వెంట విద్యుత్ స్థంబాలు వీధిదీపాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మరో అడుగు ముందుకేసి ప్రధాన మంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం %ూవీ-నాచీవీూచీ% క్రింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు చెంచుగూడెంలలో విద్యుత్ సరఫరా గిరిజనుల ఇళ్లకు కరెంట్ కనెక్షన్ గూడెంలలో అంతర్గత వీధిదీపాల ఏర్పాటుకు మరో కోటి రూపాయలు ఎంపీ శబరి మంజూరు చేయించినట్లు తెలిపారు.కరెంటు లోఓల్టేజి సమస్య పరిష్కారం కోసం మండల కేంద్రమైన కొత్తపల్లిలో 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శివపురం గ్రామంలో 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించినట్లు ఆమె తెలిపారు. ఈ కోటి రూపాయల విద్యుత్ సరఫరా మంజూరు వల్ల సిద్దేశ్వరం చెంచుగూడెంలో 40 కుటుంబాలు బలపాలతిప్ప గూడెంలో 30 కుటుంబాలు జానాలగూడెంలో 60 కుటుంబాలు మొత్తం 130 చెంచుకుటుంబాల ఇళ్ల కరెంటు సరఫరాకు రూ కోటి రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించామని ఎంపీ శబరి తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాణం - మార్గ నిర్దేశం

**మండలంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఏ.పార్వతి**

**బుక్కరాయసముద్రం నవంబర్26 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ విగ్రహం వద్ద 75 రాజ్యాంగ దిన



మహోత్సవం ను మంగళవారం గ్రామ సర్పంచ్ పార్వతి ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతిక కాదు ఒక జాతి జీవన విధానం నిరంతర చైతన్య స్ఫూర్తి అనే నినాదమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్న విషయాలను తెలుపుతూ రాజ్యాంగ నిర్మాణం - మార్గ నిర్దేశం గా సర్పంచ్ పార్వతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ,మడకశిర చంద్రమోహన్,సాకే లక్ష్మీనారాయణ,బైపిరెడ్డి ,వెంకటేష్,ఎర్ర కొండ,ఫకీరప్ప రామాంజనేయులు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం నవంబర్ 26సూర్య న్యూస్ :**రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాల



లు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా ఉన్న మన భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం పూర్తి పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు.భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన పవిత్ర గ్రంథంగా రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఈ సందర్భంగా సత్యానందరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయ లక్ష్మి భాస్కరరావు,ధరణాల రామకృష్ణ,బీర ఇస్సాక్,కడియం చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**పెదన నవంబర్ 26 సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉన్నతి ట్రైనింగ్ ప్రోగ్రాం పెదన మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయ రావు మంగళవారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో 100



రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కుటుంబంలో ఇంటర్మీడియట్, డిగ్రీ పాసైన విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ట్రైనింగ్ ఇచ్చి భోజన వసతి కల్పిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల యజమానులతో మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అర్హులైన ప్రతి విద్యార్థి ఈ ప్రోగ్రాం ట్రైనింగ్ కి పంపిస్తే ప్రభుత్వం బాధ్యత తీసుకునిఉద్యోగం కూడా ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఉపాధి హామీ పథకం లో వంద రోజులు పూర్తి చేసిన యజమానులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం దేశానికి ఆత్మ లాంటిది

**దేవనకొండ నవంబర్ 26 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ లోకేశ్వర్ రావు మాట్లాడుతూ భారతదేశానికి



రాజ్యాంగం ఆత్మ లాంటిది అన్నారు.రాజ్యాంగానికి 1949 నవంబర్ 26 రోజున తుది ఆమోదం లభించిందని, అందుకే ఈ రోజును రాజ్యాంగం దినోత్సవంగా పిలుస్తారని తెలిపారు. భారత రాజ్యాంగం కేవలం చట్టాల సముదాయం కాదని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సూత్రాలను పొందుపరిచే పత్రమని భారతీయ బౌద్ధ అని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క భారత పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఆనంద్ కుమార్ నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, సోమన్న, ఈరన్న, మద్దిలేటి, సూరి, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నంద్యాల నవంబర్ 25సూర్య న్యూస్** రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటువిధులను కూడా అనుసరిస్తూ జీవించడం మన భాధ్యతగా భావించాలిభారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నంద్యాల బొమ్మలసత్రంలో గల డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించిన విద్యార్థి యువజన దళిత సంఘాల నేతలు75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు స్థానిక బొమ్మలసత్రంలో ఉన్నటువంటి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారుఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ రామినేని రాజునాయుడు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఎన్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న గిరిజన విద్యార్థి సమాఖ్య జీవీస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్ తదితరులు మాట్లాడుతూ బ్రిటిషన్ల నుంచి మనకు విముక్తి లభించాక రాజ్యాంగ రచన చేయాలని నిర్ణయించారు.అందులో భాగంగా మొదటి సారిగా రాజ్యాంగ



పరిషత్ ను ఏర్పాటు చేశారు. ఇందులో 15 మంది మహిళలతో పాటు 299 మందిని సభ్యులుగా నియమించారనీ బీఎన్ రావు రాజ్యాంగ సలహాదారుగా నియమితులు కాగా ఈ సభ తొలి సమావేశం 1946 డిశంబర్ 9న జరిగింది రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందనీ మొత్తం 299 సభ్యులండగా తుది ప్రతి మీద 284 మంది సంతకం చేశారు.భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో రాజ్యాంగ సభకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సారధిగా కమిటీ ఏర్పాటైందనీ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భారతదేశానికి ఉత్తమమయిన రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో అవిశ్రాంతంగా పనిచేశారన్నారు. కమిటీలోని ఆరుగురు సభ్యులు మేధోమధనం నిర్వహించి కోటి రూపాయల ఖర్చుతో ప్రపంచమలోనే పెద్దదైన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఖాజా, శ్రీనివాసులు, మనోజ్, చంద్ర, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 27 నవంబర్, 2024

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తాళ్ళపూడి నవంబర్ 26 సూర్య న్యూస్ :** మండలంలోని రాగోలపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించి ప్రధానోపాధ్యాయులు దుర్గారావు రాజ్యాంగం గురించి వివరిస్తూ భారత రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని రాజ్యాంగ రచనా కమిటీకి అంబెద్కర్ అధ్యక్షులు ఉన్నారు రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ చే ఆమోదించబడిందని 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందని రాజ్యాంగాన్ని బట్టి మనదేశం రిపబ్లిక్ అయ్యిందని మన రాజ్యాంగం చాలా విశిష్టమైనదని దృఢమైనదని , అదృఢమైనదని కూడా రాజ్యాంగం మన దేశానికి చుక్కాని దేశంలోని అన్ని వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలి అంటు పరిపాలన, న్యాయ వ్యవస్థ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు అన్నీ రాజ్యాంగ పరిధిలో కొనసాగుతాయి అని భారతీయ జీవన విధానానికి మార్గదర్శి రాజ్యాంగం అని చెప్పారు. విద్యార్థులు భారత రాజ్యాంగం గురించి ఇంకా పై చదువుల్లో నేర్చుకుంటారని అన్నారు ఈ సందర్భంగా పిల్లలు మరియు పెద్దలు కూడా రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆయా కుమారి, మ.భో.కార్మికురాలు వరలక్ష్మి ఉన్నారు. .



# ఘనంగా రాజ్యాంగం దినోత్సవ వేడుకలు

**పామిడి నవంబర్ 26 సూర్య న్యూస్ :** గతంలోనే మన కోసం మన అందరి కోసం ఆలోచన చేసి భారత రాజ్యాంగం గురించి మాట్లాడుకునేందుకు మనం తప్పనిసరిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం పలు సంఘాల నాయకుడు మాట్లాడుతూ మనమందరం స్వచ్ఛందంగా మన పని మనం చేసుకున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనన్నారు ఎందుకంటే 1949లో నవంబర్ 28వ తారీకు ఆమోదముద్ర పడిన రోజు సందర్భంగా రాజ్యాంగం దినోత్సవం పేరు పెట్టారు మనమందరం భారతదేశంలో ఈరోజు తిరుగుబాటు లేకుండా శక్తివంతంగా మన రాజముద్ర ద్వారా రాజ్యాంగం అమలులో ఉన్నందున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ దేవుడు లాంటివారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ,వెంకటయ్య కుమార్ ,చలపతి ,సాకే గోవింద్ ,రామాంజనేయులు, బెస్త నారాయణమూర్తి, లక్ష్మీదేవి,సురేంద్ర ,మధు, సుధీర్ ,నిమ్మకాయల శీన ,తదితరులు పాల్గొన్నారు.



## చిప్పగిరిలో ఘనంగా...

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగ నిర్మాతకు పూలమాలతో ఘన నివాళి**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 26 సూర్య న్యూస్ :** అఖండ స్వతంత్ర భారతదేశ భవిష్యత్తు తరాల కోసం భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారు. అప్పటి భారత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న ఆమోదించారు. కనుక నవంబర్ 26న రాజ్యాంగం దినోత్సవం జరుపుకుంటున్నామని ఎంపీడీవో అల్లా బకాష్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరిలో అంబేద్కర్ కూడలి నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మనమందరం ప్రస్తుతం స్వేచ్ఛ జీవనాన్ని గడుపుతున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ కారణమన్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు విద్యార్థులు భారత దేశ పౌరులమైన మేము శాంతియుత మార్గాల ద్వారా నాగరిక సమాజం యొక్క సార్వత్రిక సూత్రంపై దేశం యొక్క సమగ్రత మరియు ఐక్యతను కాపాడుతామని, భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా ఏదైనా వివాద విషయంలో శారీరక హింసను ఆశ్రయించమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్,హౌసింగ్ ఏఈ భవ్య, ఆస్పిరేషన్ బ్లాక్ అధికారి నరసింహులు, సీఆర్పీలు నెట్టికల్లు, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



## రాజ్యాంగం అమలు ద్వారా...

# దేశ ప్రజలందరికీ సమాన హక్కులు

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రంగస్వామి**

**పత్తికొండ నవంబర్ 26 సూర్య న్యూస్** భారత రాజ్యాంగం అమలు ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు లభించాయని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మన్న,రమేశ్ బాబు, బాలభాష, దామోదర ఆచారి, మధు బాబు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం పత్తికొండ లో న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. రాజ్యాంగానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు, బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి రాజశేఖర్, న్యాయవాదులు ప్రసాద్ బాబు, జటంగిరాజు, వలి, పంపాపతి, లక్ష్మణ స్వామి, కబీర్ దాసు పాల్గొన్నారు.



# విక్టరీ ఫెస్టివల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్

**నంద్యాల నవంబర్ 26 సూర్య న్యూస్ :** విక్టరీ ఫెస్టివల్ ఎగ్జిబిషన్ను ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన విక్టరీ ఫెస్టివల్ ఎగ్జిబిషన్ను లాంఛనంగా ప్రారంభించడం అదృష్టమని ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నడు లేని విధంగా విక్టరీ గ్రాండ్ ఎగ్జిబిషన్ను మన నంద్యాల పట్టణంలో ప్రథమనంది దేవస్థానం ప్రాంగణంలో సందర్శకుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు, ఆటలు, ఆహ్లాదానికి అందరూ దూరం అవుతున్న వేళ నగరంలో కొత్త ప్రపంచం ఆవిష్కృతమైందన్నారు. విక్టరీ ఫెస్టివల్ ఎగ్జిబిషన్ను లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరిని ఈ ఎగ్జిబిషన్ అలరిస్తుందని చెప్పారు,తదనంతరం నిర్వాహకులు శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ విక్టరీ ఎగ్జిబిషన్ లో కనీవినీ ఎరుగని రీతిలో పట్టణ ప్రజలను అందరికీ ఆహ్వానం పలుకుతుందన్నారు,అంతే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు విక్టరీ ఎగ్జిబిషన్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు , నంద్యాల పట్టణ వాసులు తప్పక మా విక్టరీ ఎగ్జిబిషన్లో సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్నాల రవి చౌదరి , చూరి , గఫార్ , నవీన్ , భాస్కర్ , ఖజా తదితరులు పాల్గొన్నారు.









## 9వ వార్డులో టీడీపీ సభ్యత్వ

# నమోదు కార్యక్రమం

**దేవనకొండ నవంబర్ 26 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని 9వ వార్డులో ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించామని తెలుగు యువత నాయకులు కుక్కల వెంకటేష్, చారు సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం కలిగిన కార్యకర్తకు బీమా సౌకర్యం కల్పించిన ఘనత టిడిపి పార్టీకి దక్కుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేందుకు తెలుగుదేశం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. కేవలం రూ.100 సభ్యత్వంతో టీడీపీ కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు అందుతుందని అన్నారు.



## గంధం నారాయణరావు ను...

# భారీ మెజార్టీతో గెలిపించండి

**తాళ్ళపూడి నవంబర్ 26 సూర్య న్యూస్ :** గంధం నారాయణరావు ను భారీ మెజార్టీతో గెలిపించండి ఉపాధ్యాయ ఐక్య వేదిక డిసెంబర్ ఐదో తేదీన జరగనున్న గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి గంధం నారాయణరావుని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ ఐక్యవేదిక ఉపాధ్యాయ అధ్యాపకులకు విజ్ఞప్తి చేసింది . దానవాయిపేట లోని కార్యాలయంలో ఉపాధ్యాయ ఐక్య వేదిక నాయకులు పాల్గొన్న గంధం నారాయణ రావు కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు గంధం నారాయణ రావు జూనియర్ కళాశాల లెక్చరర్ సంఘానికి జిల్లా మరియు రాష్ట్ర నాయకునిగా చేసిన సేవలు, కొత్త కాలేజీ ఏర్పాటు చేసిన కృషి, ఉపాధ్యాయ సమస్యలపై చేసిన పోరాటాలు దృష్టిలో పెట్టుకుని ఆయనను బలపరచాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కోలా సత్యనారాయణ, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు డేనియల్ బాబు,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పి రాజారావు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామ నగేష్, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిశేషు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. నాగరాజు మున్సిపల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కెనడీ బాబు. ఎస్ ఎల్ టి జిల్లా అధ్యక్షుడు స్వామినాథన్,కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాగవర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వరి మరియు మినుము పంట

# కోత ప్రయోగాలు

**తాళ్ళపూడి నవంబర్ 26 సూర్య న్యూస్ :** తాడిపూడి గ్రామం లో వరి మరియు మినుము పంట కోత ప్రయోగాలు ఉప గణాంక అధికారులు శ్యాం ప్రసాద్, మరియు సోమరాజు ఆధ్వర్యం లో జరిగాయి. ఈ కార్యక్రమంలో రైతులు గర్రె వెంకటరమణ, సార్రెడ్డి గంగాధర్ రావు లకు సంబంధించిన సర్వే నెంబర్లు 180/3%ూ%, 188/4 లలో వరి ఎంటీయూ 1318 రకానికి సంబంధించి మరియు పి.యూ 31 రకానికి చెందిన మినుము పంట కోత ప్రయోగాలు జరగగా వరి 35 బస్తాల దిగుబడి మరియు మినుము 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏ.యస్. ఓ జో డాల వెంకట్ మాట్లాడుతూ వచ్చే నెల 10 లోపు మొత్తం ప్రయోగాలు పూర్తి అవుతాయి అని రైతులు ప్రయోగాలు జరిగే ప్రదేశానికి వచ్చి దిగుబడి తెలుసుకోవాలి అని అన్నారు వీరితో వ్యవసాయ సహాయకులు ఈశ్వర్, భార్గవ్, ఇన్స్యూరెన్స్ ఏజెంట్స్ పోసిబాబు, శ్రీనుబాబు పాల్గొన్నారు .






## ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కుల పంపిణీ

**కొవ్వూరు/చాగల్లు నవంబర్ 26 సూర్య న్యూస్ :** మండలంలోని కలవలపల్లి లో - గుడిసె చిన్న పోసమ్మకు 25,000/-,రూపాయలు చంద్రవరంలోని మద్దిపాటి వీర వెంకట సత్యనారాయణకు 27,493/-, ,ఊనగట్ల లోని పుల్లూరి సత్యనారాయణ కు 51,019/-, మరియు ముప్పవరంలోని గన్నమని సుధాకర్ కి 36,084/- రూపాయలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన చెక్కులను కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





# భారతదేశ రాజ్యాంగం అన్ని రాజ్యాంగాలకన్నా గొప్పది

**- అడిషనల్ ఎస్పీ జి.హుస్సేన్ పీరా**

## కర్నూలులో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కర్నూలు బ్యూరో నవంబర్ 26 సూర్య న్యూస్:** భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాల కన్నా గొప్పదని కర్నూలు అడిషనల్ ఎస్పీ జి.హుస్సేన్ పీరా అన్నారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఆయన ఘనంగా జరిపారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఆమోదించబడి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని, మన భారతదేశ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు మరియు మన యొక్క విధులు ఇందులో పొందుపరచబడి ఉన్నాయని అలాంటి మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషిచేసి రాజ్యాంగాన్ని తీసుకోవచ్చారన్నారు. అలాంటి రాజ్యాంగం భారతదేశంలో ఆమోదించబడి 75 వసంతాలు పూర్తి కావొస్తున్న త్వరలో నేడు మనం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం దేశానికే గర్వకారణం అన్నారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను అందరికీ వివరించారు. భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు సోమశేఖర్ నాయక్, నారాయణ,జావేద్, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సమస్యల పరిష్కారం కోరుతూ...

# ఎమ్మెల్యే బుద్ధ ప్రసాదుకు వినతి పత్రం

**చల్లపల్లి మండలం మహిళా పోలీసులు**

**అవనిగడ్డ నవంబర్ 26 సూర్య న్యూస్** చల్లపల్లి మండలం సచివాలయ మహిళా పోలీసులు మంగళవారం ఉదయం అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాదుని, యువ నాయకులు మండలి వెంకట్రామ్ లను విడివిడిగా కలిశారు. పలు సమస్యలపై పరిష్కారం కోరుతూ బుద్ధ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. అంతేకాకుండా మహిళా పోలీసులను ఒకే డిపార్ట్మెంట్ కిందకు తీసుకువచ్చి స్పష్టమైన జాబ్ చార్ట్ ప్రకటించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై బుద్ధ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడతానని, అలాగే ఒకే డిపార్ట్మెంట్, స్పష్టమైన జాబ్ చార్ట్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని బుద్ధప్రసాద్ హామి ఇచ్చారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మండలి బుద్ధ ప్రసాద్, యువ నాయకులు మండలి వెంకట్రామ్ కు చల్లపల్లి మండల మహిళా పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.



## హజ్రత్ మస్తాన్ వలి దర్గా నందు

# అన్నదాన కార్యక్రమం

**గుంతకల్లు నవంబర్ 26 సూర్య న్యూస్ :** లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు రంజాన్ తండ్రి అయినటువంటి రాజా భక్షి వర్ధంతి సందర్భంగా హజరత్ మస్తాన్ వలి దర్గా నందు ఫాతిహా ఖాని జరిపించి,పేదలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి లెజెండ్ కార్పెంటర్ బషీర్,ఖాజావలి రెడ్ డ్రాప్ ఫౌండర్ రెహ్మాన్ ప్రెసిడెంట్ మహమ్మద్ గులాం, దస్తగిరి, మహబూబ్ బాషా, పాల సేమియా బషీర్, భాష ,ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాని పూలమాలతో

# నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం నవంబర్ 26 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం కలెక్టరేట్లో మీకోసం మీటింగ్ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో భారత రాజ్యాంగ పీఠిక కలెక్టర్ చదివి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను గౌరవించడం, గుర్తించడం, రాజ్యాంగాన్ని ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 26న సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) గా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశం ఒక సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా, రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డ్వామా పిడి శివ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సి పి ఓ గణేష్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయస్థాయి స్కే్వ పోటీలకు చల్లపల్లి

# శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు


**రాష్ట్రస్థాయి పోటీలలో ఆరు బంగారు పతకాలు మరో 22 మందికి సిల్వర్, రజిత పతకాలు**

**చల్లపల్లి నవంబర్ 26 సూర్య న్యూస్** డిసెంబర్ 7, 8 ,9వ తేదీలలో హరియానాలో జరిగే జాతీయస్థాయి స్కే్వ పోటీలకు చల్లపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డి సురేష్ మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ లో భాగంగా ఈనెల 24, 25వ తేదీలలో చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కే్వ ఛాంపియన్షిప్ పోటీలలో శ్రీ చైతన్య స్కూల్ నుంచి మొత్తం 29 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఆరు బంగారు పథకాలు,16 సిల్వర్ పథకాలు,7 రజిత పథకాలు సాధించినట్లు చెప్పారు.విజేతలను ప్రిన్సిపల్ సురేష్, ఈ.జి.ఎం. మురళీకృష్ణ, రీజనల్ ఇన్చార్జి రాజేష్ బాబు, కోచ్ సుబ్బు, జాహ్నవి, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అభినందించారు. బంగారు పతకాలు సాధించిన ఆరుగురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులను ఆటపాటలలో వారి అభిరుచులను అనుసరించి తీర్చిదిద్దుతూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని అన్నారు.



# ఆంజనేయ స్వామి విగ్రహానికి రూ.4 లక్షల విరాళం

**ఆలూరు నవంబర్ 26 సూర్య న్యూస్:** నియోజకవర్గకేంద్రంలో గలఆలూరు పట్టణ శివారులో నిర్మిస్తున్న 54 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహానికి ఆలూరు కు చెందిన



హెూటల్ నిర్వాహకుడు సోడాల వెంకట రాముడు, గోవిందమ్మ దంపతులు రూ.4 లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు దలవాయి శ్రీదేవి , వీరాంజనేయులు , తదితరులు పాల్గొన్నారు

## చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న


# సమస్యను పరిష్కరించాలి

**రాష్ట్ర, విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందజేత**

**చేనేత కార్మిక సహకార సంఘాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్**

**గత ఆరు సంవత్సరాలుగా ఉన్న బకాయిలను చెల్లించండి ...172 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించి ఆదుకోవాలి**

**పెడన నవంబర్ 26 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర విద్య,ఐటీ , ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కు 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికర్మికప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు చైతన్య పని లేక ఉపాధిని కోల్పోయి, అప్పులు ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలకు ఆకలి చావుకి బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన 172 కోట్ల రూపాయలు బకాయిలను చెల్లించి ఆదుకోవాలని అన్నారు. ఆయా సంఘాలు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కార్మికులకు సరైన పని చూపులేని దుస్థితిలో ఉన్నాయన్నారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో పాల వెంకట సుబ్బారావు ఆత్మహత్యకు కారకులైన దోషులను శిక్షించాలని, వారి కబ్జాకు గురైన సాగు భూమిని తిరిగి వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలని, 11 రకాల



చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు.

**నేతన్న నేస్తం పెంచాలి : -** చేనేత కార్మికులకు ఇచ్చే నేతన్న నేస్తం పథకాన్ని 24 వేల రూపాయల నుంచి 36 వేలకు పెంచాలని మగ్గం వేసే ప్రతి ఒక్క కార్మికుని తో పాటు చేనేత ఉపకుల వృత్తుల వారికి ఈ పథకాన్ని వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత కార్మిక కుటుంబాలకు నెలకు 200 ఉచిత విద్యుత్ ను అందించాలని, చేనేతకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసును ఏర్పాటు చేయాలన్నారు.

**జీఎస్టి ని రద్దు చేయాలి :-** చేనేతపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని, ఆదరణ పథకాన్ని పునర్దించాలని వృత్తి పరికరాలను సబ్సిడీపై అందించాలని, చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పించి కార్మికులకు ప్రత్యేక బ్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని తదితర డిమాండ్లతో మంత్రి నారా లోకేష్ ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య, సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, మాజీ అధ్యక్షులు కట్టా హేమ సుందర్ రావు , నందం బ్రహ్మేశ్వర రావు, వెంకటకృష్ణ, ఈశ్వర్ రావు, గిరిబాబు, రామ్ కోటేశ్వరరావు, జి లక్ష్మి, విఘ్నేశ్వర రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఎన్టీఆర్ బ్యూరో 26 నవంబర్ సూర్యన్యూస్** నందిగామలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సాధారణ పరిపాలనా శాఖ ఆదేశాలిచ్చారు.ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తారు.నందిగామ కాకాని నగర్ కార్యాలయంలో స్థానిక కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు జనవరి 26ను జరుపుకుంటున్నామని అయితే రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా పాటించాలని అన్నారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు, అన్ని ప్రాంతాలకు అందరికి పవిత్రమయిన గ్రంథం ఇదని పేర్కొన్నారు. ఎవ్వరు అయినా రాజ్యంగాన్ని అతిక్రమించినా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసినా అది రాజ్యాంగ ఉల్లంఘనేనని, గత అయిదేళ్లుగా ఏపీలో కూడా అనేక ఇబ్బందులు వచ్చాయని రాజ్యాంగాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ప్రాథమిక హక్కులు కాలరాశారని విమర్శించారు. చిన్న పిల్లలకు కూడా రాజ్యాంగం పట్ల అవగాహన రావాలని.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు అందరం దేవుడిని ప్రార్థిస్తామని. అయితే రాజ్యాంగాన్ని గౌరవించాలని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు.



## 43 వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్

# పోటీలకు రాష్ట్ర జట్లు

**కర్నూలు నవంబర్ 26సూర్య న్యూస్** నవంబర్29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలోని కాల్ చక్రా క్రీడా మైదానంలో జరగనున్న 43 వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు మంగళ వారం కర్నూల్ నుంచి బయలుదేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర జట్టుకు అభినందనలు తెలియజేయడానికి ప్రముఖ న్యాయవాది జి శ్రీధర్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జాతీయస్థాయి పోటీలలో కూడా రాణించాలని ప్రతిభ గల క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తానని జి .శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడాకారులకు సహాయం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు , జిల్లా కార్యదర్శి నాగరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న సుంకన్న, యోగ కార్యదర్శి ప్రభాకర్, డి.ఎస్.ఏ. సిబ్బంది శేషఫణి , ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ మరియు బాల్యవివాహాల నిరోధ చట్టంపై

# అవగాహన సదస్సు కార్యక్రమం

**గుంతకల్లు నవంబర్ 26 సూర్య న్యూస్ :** పట్టణంలోనీ శ్రీశైలభ్రమరాంబికా జూనియర్ కళాశాల నందు డ్రగ్స్ దుర్వినియోగంపై అలాగే బాల్య వివాహాల నిరోధం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మనోహర్, టిడిపిలీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది డాక్టర్ బిఎస్ కృష్ణారెడ్డిపాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగాఉండాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వివాహాల వల్ల అనర్థాలు జరుగుతాయని.బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని,ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బి.వసుంధర దేవి, కళాశాల డైరెక్టర్ సత్యం, హ్యూమన్ రైట్స్ పట్టణ అధ్యక్షులు వెంకటేశులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# 75వ రాజ్యాంగ దినోత్సవం

**ఎంపీపీ దాసరి సునీత,ఎంపీడీవో సాల్మన్ రాజు**

**బుక్కరాయసముద్రం నవంబర్ 26 సూర్య న్యూస్:** మండలంలోని సిద్ధరాంపురం గ్రామపంచాయతీ లోని అమృత్ సరోవర్ దగ్గర రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ దాసరి సునీత 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామపంచాయతీలోని చెరువులో త్రవ్వించిన అమృత్ సరోవర్ పని దగ్గర రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను మండల అధ్యక్షులు దాసరి సునీత ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందిన భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగం అని ఈ రాజ్యాంగం భారతదేశంలోని పౌరులందరికీ సమన్యాయం సమానత్వం సమాన హక్కులను కల్పించడం జరిగిందని, భిన్నత్వంలో ఏకత్వానికి రాజ్యాంగం ఒక ప్రతీక అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఎం ఏ సూపరింటెండెంట్ శైలజ , ఎంపీడీవో సాల్మన్ రాజు , నాయకులు బుల్లె నారాయణస్వామి , ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ పోలేరయ్య , ఈసీ శివరామకృష్ణ , సాంకేతిక సహాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధి కూలీలు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.



# పర్యాటక ప్రాంతంగా అందాల కోనసీమ

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రయత్నాలుకు కార్యరూపం**

**ఆత్రేయపురం నవంబర్ 25 సూర్య న్యూస్ :** కోనసీమను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, తద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రయత్నాలు కార్యరూపం అవ్వబోతుందని టిడిపి నాయకులు అభిప్రాయం పడ్డారు.వారు మాట్లాడుతూ ఆత్రే యపురం మండలం లొల్ల లాకుల ఎగువ భాగం (అప్ స్ట్రీమ్ )నందు బోటు రేసు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఈరోజు కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో వెల్లడించారు. జిల్లా పర్యాటక కమిటీ ఆధ్వర్యంలో కోనసీమ జిల్లాలో పాసర్లపూడి, ఆదుర్రు గ్రామాలలో బోటింగ్ టెర్మినల్స్ ఏర్పాటు, కోటిపల్లి నందు టూరిజం రిసార్ట్ మరియు ఆపరేషన్ మేనేజ్మెంట్ నిర్వహణ పనులు, ఆత్రేయపురం లొల్ల లాకుల నందు ఫెడల్ బోట్ రేష్ నిర్వహణ అంశాల పురోగతిపై కమిటీ ఆధ్వర్యంలో సమీక్షించారు అని అన్నారు. జిల్లా పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లొల్ల లాకులు వద్ద ప్రస్తుతం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ఉన్న కట్టడాలు, ఎక్విప్మెంట్ జోలికి వెళ్లకుండా,,, మిగిలిన స్థలాన్ని అద్దె ప్రాతిపదికన ఏజెన్సీలకు కేటాయిస్తూ. ఫెడల్ బోట్ రేస్ నిర్వ హణ ద్వారా ఖర్చులు రాబడిని దృష్టిలో ఉంచుకొని పర్యాటక శాఖకు లాభదాయకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.పశ్చిమగో దావరి జిల్లా సిద్ధాంతం లాకుల వద్ద సన్రైజ్ బోట్ రేస్ మాదిరిగా ఆర్థికపరమైన నమూనాలు రూపొందించి డిసెంబర్ మూడు నాటికి సమర్పిం చాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి పండుగ వేళల్లో గతంలో బోట్ షికారు నిర్వహించిన మత్స్యకార ఏజెన్సీలను మరియు ఇతర చోట్ల ఇదే తరహా బోటు రేసు నిర్వహిస్తున్న పర్యాటక ఏజెన్సీలను సంప్రదించాలని పర్యాటకశాఖ అధికారులను కలెక్టర్ కోరారు. తదుపరి ఈ ప్రాంతాన్ని రిసార్ట్స్ వంటి వసతుల పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు ఉంటాయని అధికారులు అంచనా వేశారు. పర్యాటక అధికారులు పూర్తిస్థాయిలో మెకానిజంపై దృష్టి పెట్టి అంచనా లు రూపొందించాల్సి ఉంది. భూముల విలువ, నిర్మాణాల పెట్టుబడి, రెవెన్యూ రాబడి అన్న కోణంలో ప్రామాణిక ఆపరేషన్ ప్రొసీజర్ ను రూపొందించాలని కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ కు కలెక్టర్ భాధ్యతలు అప్పగించారు.లాకులు సుందరీకరణ అభివృద్ధి, ఆపరేషన్ ఏజెన్సీల ఫైనలైజేషన్,. రహదారులు భవనాల శాఖ ద్వారా పర్యాటకుల సౌకర్యార్థం బారికేడింగ్ ఏర్పాటు చేయడం తదితర అంశాలపై చర్చించారు.కోనసీమను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి జిల్లాస్థాయిలో కదలిక రావడం వెనుక అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకురావడంతో పాటు, మంత్రితో పాటు సంబంధిత అధికారులకు ఇందుకు సంబంధించి ప్రణాళిక అందించడంతో కార్యక్రమం ముందుకు వెళ్తోంది. కొత్తపేట నియోజకవర్గంతో పాటు కోనసీమ ప్రాంత అభివృద్ధికి సీనియర్ శాసనసభ్యులుగా బండారు సత్యానందరావు చేస్తున్న కృషిని అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల బాబ్జి, కాసా విజయసాగర్ ,బూసి భాస్కరరావు ,ఎల్లమెల్లి జగన్మోహన్, బూసి విష్ణు ,సేలం సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 27 నవంబర్, 2024

## భారత రాజ్యాంగ పరిరక్షణకు
# పాటుపడదాం

**భారత రాజ్యాంగం మనందరికీ స్ఫూర్తి**

**ఐక్యత సోదర భావాలే దేశానికి రక్షణ కవచం**

**మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి**

**నందవరం నవంబరు 26 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ పరిరక్షణకు మనమంతా పాటు పడుదామని మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ పుల్లయ్య లు తెలిపారు. మంగళవారం నందవరం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి పుల్లయ్య, మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం ఎందుకు ఏర్ప డింది, దానిని ఏ విధంగా తయారు చేసుకున్నాము, భారత రాజ్యాంగ విశిష్టతను గురించి, వాటి గొప్పతనం గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. భారతదేశంలో భారత రాజ్యాంగం అమలు కాకముందు ఉన్న పరిస్థితులు, అనంతరం జరిగిన పరిణా మాలను విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ , ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చద వాలని, వాటిలో ఉన్న ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, విధులు, భారత రాజ్యాంగ విశిష్ట తను గురించి తెలుసుకోవాలని, భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి అని కోరా రు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వ్యాసర చన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి పుల్లయ్య,చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు బసవరాజు, ప్రసాద్, శేఖరప్ప, పరమేష్, పార్వతి, విజయలక్ష్మి, ప్రమీల, సిఆర్ఎంటి ఉరుకుందు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# వరహాల గెడ్డ లెక్కలు తేల్చాలి..!

**స్వచ్ఛ సందర పార్వతీపురంలో గెడ్డను సుందరంగా తీర్చిదిద్దాలి**


**గెడ్డ కబ్జాలు తొలగించాలి**

**గెడ్డపై ఇష్టానుసారంగా నిర్మించిన వంతెనలను తొలగించాలి**

**ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు**

**పార్వతీపురం నవంబర్ 26 సూర్య న్యూస్ :** పార్వతీపురం పట్టణ నడిబొడ్డున ప్రవహిస్తున్న వరహాలగడ్డ లెక్కలు తేల్చాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కోరారు. మంగళ వారం ఆ సమితి ప్రతినిధి కోరాడ కాళీ కుమార్ తో కలిసి వరహాల గెడ్డను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిచెర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రఘు చక్రవర్తి ఆదేశాల మేరకు వరహాలు గెడ్డను పరిశీ లించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గెడ్డలను పరిరక్షించే భాగంలో కందివలస కంది గెడ్డలో యాత్ర ప్రారంభమవుతుందన్నారు. దీనిలో భాగంగానే వరహాలు గడ్డను పరిశీలించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వరహాలగెడ్డ పార్వతీపురం మండలంలోని చందలంగి గ్రామ అడవుల్లో పుట్టి కొత్తవలస, బుట్టివలస, సివంద్రవలస, పెద్దమరికి, శ్రీరంగపురం, గదబవలస, కృష్ణపల్లి, జగన్నాధపురం, పార్వతీపురం, బెలగాం, అడ్డాపుసిల గ్రామాల మీదుగా సుమారు 23 కిలోమీటర్లు ప్రవహించి గరుగు బిల్లి మండలంలోని ఉల్లిభద్ర గ్రామం వద్ద నాగావళిలో కలుస్తుందన్నారు. సర్వే నెంబరు 410 లో గల వరహాల గడ్డ పార్వతీపురం పట్టణానికి ప్రకృతి ప్రసాదం అన్నారు. పట్టణ మురుగును, వర్షపు నీటిని బయటకు తోడుకు వెళ్లే సహజ వనరున్నారు. కొంతమంది కబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారన్నారు. కళ్ళముందే వరహాల గడ్డ కబ్జాకు గురై చిక్కి శల్యమైనప్పటికీ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, సచివాలయ అధికారులు సిబ్బంది కబ్జాలను ఆపే ప్రయత్నం చేయటం లేదన్నారు. కొంతమంది అధికారులు గడ్డను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే పనిలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పటికే వరహాలు గడ్డపై అడుగడుగునా వంతెనలు నిర్మించి, ఆ వంతెనలు సైతం అద్దెకు ఇచ్చుకునే దుస్థితి నెలకొందన్నారు. పట్టణ మెయిన్ రోడ్డు లో ఉన్న వరహాల గెడ్డను పాత రికార్డుల ప్రకారం కొలతలు వేసి, ఆక్రమణలు తొలగించి, ఆక్రమణదారులపై, అందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ సందర పార్వతీపురం కార్యక్రమానికి చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ తొలత వరహాల గడ్డను సుందరంగా మార్చే ప్రయత్నం చేయాలన్నారు. వరహాల గడ్డను సుందరంగా తీర్చిదిద్దితే పార్వతీపురం సగం సుందరంగా మారుతుంది అన్నారు. విలువైన గడ్డ భూములను ఆక్రమించిన వారిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. గడ్డను ఆక్రమించిన వారు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా సరే వారిపై తగు చర్యలు తీసుకుని, గడ్డను రక్షించి భావితరాలకు వరహాలు గడ్డ రూపాన్ని అందించాలని వారు కోరారు.






## గిరిజనుల పట్ల ఉదారత చాటుకుంటున్న
# పోలీస్ కృష్ణమూర్తి

**పార్వతీపురం నవంబర్ 26 సూర్య న్యూస్:** పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కోఆర్డీనేటర్ కే. కృష్ణమూర్తి( హెచ్.సి 1273).. ప్రతి నెల తన జీతంలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలు కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మం డలం, చందలంగి గిరిజన గ్రామం లోని 40 మంది వృద్ధులుకు, దివ్యాంగులకు , మహిళలుకు రగ్గులు , స్టీలు గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కృష్ణమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు త్రినాధ, వాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆయుర్వేద్ యాప్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం నవంబర్ 26సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ రూపొందించిన 'దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ అభియాన్' (Desh ki Prakruti Parikshan Abhiyaan) దేశ వ్యాప్తంగా ఈ రోజు ప్రారంభిస్తున్న సందర్భంగా కృష్ణా జిల్లాలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ ప్రత్యేక ఆయుర్వేద యాప్ ను మంగళవారం మీకోసం హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుర్వేదం ప్రకారం, ప్రతి వ్యక్తి శరీర నిర్మాణం ప్రత్యేకమైనది, కావున ఈ యాప్ ప్రతివ్యక్తి శరీర ధర్మస్వభావాన్ని (వాత, పిత్త, కఫ) గుర్తించి, ఆ వివరాల ఆధారంగా, ఆరోగ్య స్థితిగతులను మరియు జీవనశైలి విధానాన్ని పొందుపరుస్తుందన్నారు. ఆయుర్వేదం ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇది మరింత ఆసక్తి కలిగించేలా ప్రాధాన్యతను పొందిందన్నారు. దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ అభియాన్' యాప్, ప్రతి వ్యక్తి యొక్క శరీర ధార్మిక స్వభావాన్ని (body constitution) అంచనా వేయడంలో సహాయపడుతుందన్నారు. ఆరోగ్యాన్ని ఆయు ర్వేదం పద్ధతుల్లో నిర్వహించడం, ఆయా వ్యక్తులకు అనుగుణంగా ఆరోగ్య సూచనలు, ఆహార నియమాలు, అనుకూల మార్గదర్శకాలను అందించడం ఈ యాప్ యొక్క ముఖ్య లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయుర్వేద వైద్య నిపుణులు, వైద్యాధికారులు డాక్టర్ ప్రసన్న, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ మాధవి, డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జావేద్ ఖాన్, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ భగవాన్ యాప్ ముఖ్య ప్రయోజనాలు వివరిస్తూ ప్రతి వ్యక్తి యొక్క శరీర ధార్మిక స్వభావం (%ఎశీసఎ ఎశీఅర్అ– ్ఓఅశీఅ%) అంచనా వేయడం, ఆయా ధార్మిక స్వభావాలకు అనుగుణంగా ఆయుర్వేద ఆరోగ్య సూచనలు ఇవ్వడం, వ్యక్తిగత ఆరోగ్యానికి అనుకూల ఆహార పు అలవాట్లు, జీవనశైలి మార్గదర్శకాలను అందించడం, ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుర్వేద పద్ధతులను ప్రోత్సహించడం. ఈ యాప్ పై పరిశోధన కార్యక్రమం 26 నవంబర్ 2024 నుంచి 25 డిసెంబర్ 2024 వరకు (ఒక నెలపాటు) దేశవ్యాప్తంగా ప్రతి ఆయుర్వేద కళాశాల, ఆసుపత్రి మరియు డిస్పెన్సరీలలో నిర్వహిం చబడుతుందని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని తమ శరీర ధర్మస్వభావాన్ని అంచనా వేయించుకోవచ్చని, ఆయుర్వేద సూచన లను పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆయుర్వేద పద్ధతులను తమ ఆరోగ్య సంరక్షణలో భాగం చేసుకోవాలని కలెక్టర్ గారు సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని ఆయుర్వేదం ద్వారా తమ ఆరోగ్య సంరక్షణకు దోహదపడవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డ్వామా పిడి శివ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సి పి ఓ గణేష్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## ఇళ్ల మధ్య వైన్ షాపులను తొలగించాలని – ఐద్వా డిమాండ్

**కుక్కునూరు నవంబర్ 26 సూర్య న్యూస్** కుక్కునూరు మండల కేంద్రంలో ఉన్న వైన్స్ షాప్ తో జనం పరేషాన్ అవుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నాయకురాలు కోట రామలక్ష్మి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సుందరయ్య భవనం ప్రజాసంఘాలు కార్యాల యం నుండి రామలక్ష్మి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ ఇళ్ల మధ్య షాప్ ను తక్షణమే తొలగించాలని, వైన్స్ ఇళ్ల మధ్యే ఏర్పాటు చేయడంతో పలువురు అవస్థలు పడుతున్నారని,నిత్యం రద్దీగా ఉండే వైన్స్ షాప్ వద్ద మందుబాబులు చేసే హడావుడితో చుట్టుపక్కల జనం బెంబేలెత్తిపోతున్నారు.మందుబాబులు ఫుల్లుగా తాగి షాప్ వద్దే గొడవలకు దిగి వారి నోటి నుంచి వచ్చే బూతుల పురానాన్ని భరించలేకపోతున్నమని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాత్రి,పగలు మందుబాబులు చేసే రొచ్చుతో మహిళలు ఇళ్ళల్లో ఉండటం కూడా కష్టంగా ఉందని వాపోతున్నారు.ఇళ్ల సమీపంలో మందుబాబులు చెత్త చెదారం పడేయడంతో దోమలు,ఈగలు వ్యాప్తి చెంది రాత్రి వేళల్లో కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయిని జనం ఆవేదన చెందుతున్నారు.పిల్లలయితే నిద్ర పోవటానికి పడరాని పాట్లు పడుతున్నారని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. అపరిశుభ్రత నెలకొని విషజ్వరాలతో పాటు పలు వ్యాధుల బారిన పడుతున్నామని మండల కేంద్ర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎక్సైజ్ , పోలీస్ శాఖ స్పందించి వైన్స్ షాప్ పై దృష్టి సారించి ఇళ్ల మధ్య ఉన్న వైన్స్ షాప్ తక్షణమే తొలగించాలని, వైన్ షాప్ దగ్గర్లో ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ స్కూల్,ప్రవేట్ స్కూల్ ఉన్నాయి అని అటు వైపు నుండి జూనియర్ కళాశాలకు విద్యార్థులు వెళ్తున్నారు. వెళ్లే సందర్భంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఊరు బయట వైన్ షాప్ ఏర్పాటు చేయాలని లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గోరంట్ల నవంబర్ 26 సూర్య న్యూస్** మండల తాహశీల్దారు కార్యాలయంలో మంగళవారం ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబర్ 26 నాటికి75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల తాహశీల్దారు జి.మారుతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ హక్కులు మరియు పౌరుల యొక్క బాధ్యతలను వివరించారు.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సేవ కోసమే అని,కార్యాలయ సిబ్బంది అందరూ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సహకరించి వారి సమస్యల శాంతియుతంగా పరిష్కరించి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి, మరియు గ్రామ రెవెన్యూ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఎల్.సి కెనాల్ నీరు సక్రమంగా పారెందుకు
# అనునిత్యం నిఘా ఉంచాలి

**ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**బుక్కరాయసముద్రం నవంబర్ 26 సూర్య న్యూస్** శింగనమల నియోజకవర్గము హెచ్.ఎల్.సి. కెనాల్ నీరు సక్రమంగా పారెందుకు సంబంధించిన అధికారులు నిఘా ఉంచాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్.ఎల్.సి. అధికారులు తో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ హెచ్.ఎల్.సి. కెనాల్ నీటి పారుదల గురించి రైతులు లష్కర్ ల మీద ఆధారపడినారని పేర్కొన్నారు. అట్లుగాకుండా ఎ.ఇ., డి.ఇ. లు కూడా కెనాల్ నీరు పారుదల విషయంలో రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు త్వరలో కెనాల్ నీరు పారుదల విషయం లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు కెనాల్ నుండి సుబ్బరాయ సాగర్ కు నీరు సరిగా పారడం లేదని ఈ నేపథ్యంలో సంబంధించిన అధికారి నిర్లక్ష్యం వీడాలని తెలిపారు అదేవిధంగా బుక్కరాయసముద్రంలోని నారాయణప్ప కుంటకు కెనాల్ నీరు వదలాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుడు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా 75వ భారత రాజ్యాంగ
# దినోత్సవ వేడుకలు

**చిలమత్తూరు నవంబర్ 26సూర్య న్యూస్** స్థానిక శాఖ గ్రంధాల నందు భారత రాజ్యాంగ దినోత్సవమును పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి ఆర్ మల్లికార్జున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడమైనది గ్రంథాలయ అధికారి మల్లికార్జున భారత రాజ్యాంగ పీఠికను పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ పీఠిక ఆమోదించగా 26 జనవరి 19 50 న అమల్లోకి వచ్చింది అని అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనది అని రాజ్యాంగాన్ని ఆమోదించిన 75ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివప్ప,నాగేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం నాగలక్ష్మి, మరియు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.



# బడ్జెట్ పేరుతో రక్షణ కరువు..!

**మహానంది నవంబర్ 26 సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో బడ్జెట్ పేరుతో భక్తులకు రక్షణ కరువు అయింది. గతంలో ఎనిమిది మంది వివిధ షిఫ్టుల్లో క్షేత్రంలో హెూంగార్డ్స్ క్షేత్రానికి భక్తులకు రక్షణ కల్పించేవారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా క్షేత్రంలో నీ ప్రధాన ముఖద్వారం, పెద్ద మరియు చిన్న కోనేరు ల వద్ద విధులు నిర్వహించేవారు. కానీ బడ్జెట్ అధికమవుతున్న కారణం చేత ఇద్దరిని మాత్రమే రక్షణ కోసం దేవస్థానం అధికారులు హెూంగార్డుల ను నియమించుకోవడం తో పలు సమస్యలు ఎదురవుతున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు చేసే సమయంలో వారంలో కనీసం మూడుసార్లు గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. కోనేరుల వద్ద కూడా తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నట్లు సమాచారం. ఆలయ ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు చేసే సమయంలో దేవస్థానం సిబ్బంది కానీ హెూంగార్డులు గాని లేకపోవడం వల్లనే తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. దీనికంతటికీ కారణం బడ్జెట్ పద్మనాభం అని సమాచారం. భక్తులకు రక్షణ కల్పించాల్సిన దేవస్థానం అధికారులు బడ్జెట్ పద్మనాభం పేరుతో ఎన్ని గొడవలు ,ఎన్ని వివాదాలు జరుగుతున్న పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒకానొక దశలో హెూంగార్డులు కూడా మహానంది దేవస్థానంలో విధులు నిర్వహించాలంటే బెంబేలెత్తిపోతున్నట్లు సమాచారం. ఇద్దరూ లేక ముగ్గురు ఉండాల్సిన స్థానంలో ఒకరిని మాత్రమే హెూంగార్డులను కేటాయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. క్షేత్రంలోని నంది సర్కిల్లో వాహనాలను క్రమ పద్ధతిలో నిలపడానికి ,చెప్పుల స్టాండు, సెల్ఫోన్ భద్రపరిచే ప్రాంతం మరియు పూజా సామాగ్రి విక్రయించే ప్రాంతాలతో పాటు కోనేరుల వద్ద కూడా గొడవలు ,వివాదాలు జరిగి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన సందర్భాలు కో కొల్లలుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎవరు ఏమైపోతే మాకేంటి మా బడ్జెట్ మాది, భక్తుల భద్రత భక్తులే చూసుకోవాలి అని గాలికి దేవస్థానం అధికారులు వదిలేసినట్లు తెలుస్తుంది.





# మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### జిసిసిని ప్రక్షాళన చేస్తా కాఫీ కొనుగోలు పై దృష్టి సారించండి

### జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 26సూర్య న్యూస్:** అరకు వేలి నియోజకవర్గ కేంద్రంలో డివిజన్ స్థాయి జిసిసి సమావేశం నిర్వహించారు . కాగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి





పూలమాలవేసి ఘనంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... నూతన సమాజానికి జాతి పునర్జీవనానికి భారత రాజ్యాంగ పీఠిక పునాది లాంటిదని, 1949 నవంబర్ 26 మన రాజ్యాంగం తుది రూపు దిద్దుకొని అమలుకి సిద్ధమైందని, 1956 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, గొప్ప ప్రజాస్వామ్యం దేశం భారత దేశం అని భిన్నత్వంలో అక్కత్వం కలిగిన దేశం భారతదేశం అని ,దళిత గిరిజన భాడుగు బలహీన వర్గాల వారికీ అనేక రిజర్వేషన్ కల్పించిన ఘనత డా బాబా సాహెబ్ అంబేద్కర్ అని, రాజ్యాంగంలో ఉన్న హక్కులు, చట్టాలు అమలుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. అనంతరం జీసీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... జీసీసీ బలోపేతానికి ప్రతి ఒకలు కృషి చెయ్యాలని కాఫీ కొనుగోలు 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కొనే లక్ష్యంగా పని చెయ్యాలని, జీసీసీ ద్వారా కాఫీ రైతులు లాభదాయకంగా ఉండాలని, జీసీసీ పై రైతుల్లో నమ్మకం కలిగించాలని ,జీసీసీ పరువూనీ నిలబెట్టే విదంగా ఉద్యోగుల పనితిరు ఉండాలని, వ్యక్తి కంటే జీసీసీ వ్యవస్తే ముఖ్యం అని, జీసీసీ నీ ప్రక్షాళన చేస్తానని, ప్రక్షాళన చేసినప్పుడే నూతన మార్పులు జరుగుతాయాని, జీసీసీ పెట్రోల్ బంకులు నష్టాల్లో లేకుండా చూడాలని గ్యాస్ కనక్షాన్లు పెంచాలని జీసీసీ సంస్థ అన్ని సంస్థ లు కన్నా మెరుగ్గా ఉండేలాగా అందరు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ ( కాఫీ )ఎం వి వి ఎస్ ఉమాదేవి, కాఫీ మేనేజర్ టి .శ్రీనివాస్ రావు. ఎ విశ్వనాధ్, పాడేరు జి సి సి డి ఎం డుప్ప .సింహాచలం,చింతపల్లి డిఎం దేవరాజు,మేనేజర్స్, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 75వ భారత రాజ్యాంగ

# దినోత్సవ వేడుకలు

**కాకినాడ బ్యూరో నవంబర్ 26 సూర్య న్యూస్ :** జెఎన్ టియుకే ప్రాంగణంలో మంగళవారం ఉదయం 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను సేనట్ హాల్







నందు ఘనంగా నిర్వహించారు. జెఎన్ టి యుకె ఎస్సీ, ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ ఎం కుమార్ స్వామి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఉపకులపతి ప్రో కె వి ఎస్ జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా రెక్టర్ ప్రో. కెవి రమణ, ఇన్చార్జి రిజిస్టర్ ప్రో. వి. రవీంద్రనాథ్, ఓ.ఎస్.డి ప్రో.డి. కోటేశ్వరరావులు వేదికనలం కరించగా విశిష్ట అతిథిగా విశాఖ పట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి.సత్యనారాయణ ఇచ్చేశారు. ఈ సందర్భంగా అతిథులు డా.వి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ కె వి ఎస్ జి మురళి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం దేశంగా అవతరించిన మన దేశానికి దిక్సూచి భారత రాజ్యాంగం అన్నారు. బుద్ధుని బోధనల ద్వారా డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రభావితమై దాని యొక్క భావ సారూప్యతను భారత రాజ్యాంగంలో పొంది పరచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని ఇతరులకు కూడా రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరించాలన్నారు. విశిష్ట అతిధి డా.జి సత్యనారాయణ మాట్లాడుతూ 75వ సంవత్సరాల నుండి భారత దేశం ఆర్థిక అసమానతలు లేని దేశం గా మరియు సమైక్యంగా ఉండటానికి కారణం భారత రాజ్యాంగమే అన్నారు. భారత రాజ్యాంగం అనేది ఎప్పటికీ రాజ్యాంగ విలువలను అందరికీ తెలియజేసి దాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముందుగా డా. బి.ఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద మరియు యూనివర్సిటీ ప్రాంగణంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం అతిధులు ప్రతి ఒక్కరి చేత భారత రాజ్యాంగ పీటికను చదివింప చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు,యూసిఇకే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట లో ఘనంగా రాజ్యాంగ

# ఆమోద దినోత్సవం

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట నవంబర్ 26 సూర్య న్యూస్ :** జగ్గంపేట పాత ఎస్సీ బాలుర వసతి గృహంలో అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద



దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా మంగళవారం ఉద యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు మాట్లాడుతూ మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ ప్రజలందరికీ రాజ్యాంగ ఫలాలు సమానంగా అందాలని సమన్యాయ పాలన ప్రాథమిక స్వేచ్ఛలు కలిగి ఉండాలని ఆర్థిక,సామాజిక,న్యాయం అందరికీ ఒకే విధంగా అందాలని గొప్ప మనసుతో రాజ్యాంగం రచించి రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ హయాంలో అందించిన రోజు మరియు ఇదే రోజు ఆమోదించిన రోజని రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షులు డా.బి.ఆర్ అంబేద్కర్ ఈ గ్రందాన్ని వ్రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని రాజ్యాంగం రచించేటప్పుడు 395 నిబంధనలు,22 భాగాలు, 8 షెడ్యూల్ గా అంబేద్కర్ పీఠిక సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవాబత్తుల దానియేలు,మద్రి పృద్విరాజ్,జోడా చైతన్య కుమార్,మూరా గోపి,జుత్తుక రమేష్, చెరుకూరి రాజు,బోండు సుధాకర్,సైనం మోషే,మూరా నాగు, తలారి చిన్ని,వేమగిరి రవి కుమార్, కొత్తపల్లి మల్లన్న,యల్లమిల్లి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి

**గుంతకల్లు నవంబర్ 26 సూర్య న్యూస్ :** పట్టణంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక సంస్థ మరియు బ్యాక్ వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు అలాగే గాంధీ విగ్రహం నుండి పోటీ శ్రీరాములు విగ్రహం వరకు పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మానవహారం గా ఏర్పడి వక్త లు మాట్లాడుతూ..... విద్యా ఉద్యోగాలు సంపదలు వచ్చాయని స్వేచ్ఛ సమానత్వం సోదర భావం సామాజిక ఆర్థిక రాజకీయ ఎదగడానికి భారత







రాజ్యాంగం అందించిందని కోట్లాదిమంది వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలను ప్రతి పౌరుడు పండగల నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ,భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్ష కార్యదర్శులు జింకల వేణుగోపాల్ ,టీచర్ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు జింకల సరస్వతి ,బ్యాక్ వర్డ్ అండ్ మైనార్టీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషోర్ ,రాష్ట్ర కార్యదర్శి ఉజ్జినప్ప, జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ, సభ్యులు నాగేష్, మధు ,వరప్రసాద్ ,భారత రాజ్యాంగ అవగాహన వేదిక కమిటీ సభ్యులు రామకృష్ణ, చౌక్కా సునీల్ ,పంపాపతి అలాగే సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు శాస్త్ర జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట నవంబర్26 సూర్యన్యూస్** మండలంలోని గండ్రాయి మెయిన్ పాఠశాలలో భారత రాజ్యాంగదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా






ప్రదానోపాద్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత దేశ రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు. సుబ్బారావు రమాదేవి దేవదానం, కృష్ణంరాజు పాల్గొన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిరుమలగిరిలో ఘనంగా జరుపుకున్నారు.. విద్యార్థులకు రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశం ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు వివరించారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. బాలల హక్కుల గురించి రాజ్యాంగంలో ఏవిధంగా పొందుపరిచారో ఉపాధ్యాయురాలు చాముండేశ్వరి వివరించారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు విద్యార్థులకు రాజ్యాంగం లోని ఆర్టికల్స్ గురించి మనం మనల్ని ఎలా పరిపాలించుకోవాలో రాజ్యాంగం తెలియజేసిందని తెలిపారు.

### ఘనంగా భారత రాజ్యాంగ

# 75 వసంతాల వేడుక

**పాడేరు నవంబరు 26సూర్య న్యూస్:** 75 వసంతాల భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎ ఎస్



దినేష్ కుమార్ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి మంగళ వారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ 1949 26 రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందన్నారు. రాజ్యాంగంలో షెడ్యూ 5, 6 లను ఏర్పాటు చేసారని అన్నారు. రాజాంగంలో పొందు పరిచిన విధంగా అందరం ఉద్యోగాల పొందుతున్నామని పేర్కొన్నారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి. ఆర్. ఓ పద్మలత, డి. ఆర్. డి. ఏ .పి.డి. వి.మురళి వివిద విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఐటిడి ఏ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు ??. వేంకటేశ్వరరావు, వి. ఎస్. ప్రభాకరరావు, పరిపాలనాధికారి ఎం. హేమలత అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట నవంబర్26 సూర్యన్యూస్** 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో సాయిబాబా గుడి వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి



స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టీడీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల లక్ష్మణరావు, కర్రీ చిన్న, కౌన్సిలర్స్ కంచేటి గీతారాణి, గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, సూర్యదేవర రాంప్రసాద్, కర్ల జోజీ, షేక్ మధార్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల త్రివర్ణ పతాక ప్రదర్శన అలరించింది.

### విద్యాప్రమాణాలు మెరుగు పడకపోతే

# చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు నవంబరు 26సూర్య న్యూస్:** విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడక పోతే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల బోధనా తీరు మారాలని అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల విద్యాధికారులు లకు బేస్లైన్



ఎగ్జామ్ దిశ కార్యక్రమం అమలుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ లోపం వలనే విద్యార్థుల విద్యాసామర్థ్యాలు సక్రమంగా లేవని అన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఎం. ఇ. ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అంకితభావంతో కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులకు బేస్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందని విద్యార్థులను ఎబి సిడిలు గా విభజించి సిడి గ్రూపులలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలన్నారు. సిడి విద్యార్థుల స్థాయి నుండి ఎబి స్థాయికి వచ్చేలా బోధించాలని అన్నారు. ఎం ఇ ఓలు తనిఖీకి వెళ్లి నపుడు ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టి బోధిస్తున్నది లేనిది తప్పని సరిగా పరిశీలించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులు మూడవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవ ???? పోతున్నారని అన్నారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా చర్చించి విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తగిన సూచనలు సలహాలు అందించాలని అన్నారు. ప్రతీ విద్యార్థికి సమగ్రంగా రాయడం, చదవడం రావాలని అన్నారు. బేస్ లైన్ ఎగ్జామ్ గతంలో ఎప్పుడూ నిర్వహించడం జరగలేదన్నారు. ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి విద్యార్థుల విద్యా నాణ్యతలు మెరుగు పరచాలన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన అంశాలను విద్యార్థులకు నేర్పించాలన్నారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాలను పరిశీలించి స్టార్ రేటింగ్ ఇస్తామన్నారు. ఈనెల 29,30 తేదీలలో మార్గదర్శిని వర్కుషాపునిర్వహిస్తామ న్నారు. ఎటిడిబ్ల్యూ ఓలు, ప్రధానోపాధ్యాయులు, ఎం ఇ ఓలు ప్రతీ పాఠశాల నుండి ఇద్దరు మెంటార్సు పాల్గొనాలని సూచించారు. మార్గదర్శి ని కేరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. శిక్షణా కార్యక్రమానికి ఇంటర్మీడియెట్ కళాశాలలను ఎవరూ పాల్గొనలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, డి. ఇ. ఓ బ్రహ్మాజీ రావు, 11 మండలాల ఎటిడబ్ల్యూ ఓలు, ఎం. ఇ. నీతి ఆయోగ్ ప్రొగ్రాం అధికారి నారాయణ రెడ్డి రంపచోడవరం,చింతూరు డివిజన్ల అధికార్లు పర్చువల్ గా పాల్గొన్నారు.

### భద్రాద్రి జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయికి

## రాహుల్ విజ్ఞాన్ విద్యార్థిని రుత్విక

**చర్ల నవంబర్26 సూర్య న్యూస్ :** అతి పిన్న వయస్సులో తాను చదువుతోన్న స్కూల్, నివసిస్తోన్న ఊరు, జిల్లా పేర్లను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిందా బాలిక... ఈ నెల 23న పాల్వంచలో జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ అండర్-10 బాలికల విభాగంలో 300మీటర్ల పరుగు పందెం పోటీల్లో పాల్గొని ఔరా అనిపించుకుంది అందరి చూపు తన వైపు మళ్లించుకుందా చిన్నారి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో విద్యనభ్యసిస్తోన్న విద్యార్థిని ఆత్మకూరి రుత్విక జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. అందుకుగాను వచ్చే నెలా డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే అథ్లెటిక్స్లో పాల్గొంటుందని పాఠశాల యాజమాన్యం గర్వంగా చెప్పారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రవి కుమార్, రాష్ట్ర స్థాయి స్థాయికి ఎంపికైన రుత్వికతోపాటు ఆమె తల్లిదండ్రులను రాహుల్ విద్యాలయం చైర్మన్ డాక్టర్ డీఎన్. కుమార్, డాక్టర్ ప్రతిభ, టీవీపీసీ శాస్త్రితోపాటు ప్రిన్సిపాల్ వర్మ రాజు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందనలు తెలిపారు.




# 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జయహో జానయ్య పాట

### జై భీమ్ ఎమ్మార్పీఎస్ కోసిగి మండల అధ్యక్షుడు వికలాంగుడు రాజేష్ చేతులు మీద విడుదల

**మంత్రాలయం నవంబర్ 26 సూర్య న్యూస్** జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన 75 వ రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ జయహో జానయ్య అనే పాటను సొగనూర్ ఆనంద్ రచించి పాడడం జరిగింది. ఈ పాటను కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం ఘనంగా రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం నుండి రాగసుధ లాడ్జి వరకు భారీగా ర్యాలీ చేపట్టి, పాటను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ... పేదింటి కుసుమం ఆనందు పాటను ఢిల్లీకి పరిచయం చేపిస్తానని మంత్రాలయం నియోజకవర్గం సినీ పరిశ్రమలాగా ఈ ఆడియో ఫంక్షన్ జరగడం గర్వకారణం. మంగళవారం అన్ని కులాలు సమానంగా జీవిస్తున్నారు మాట్లాడుతున్నారు అంటే రాజ్యాంగం పుణ్యమే, రాబోయే రోజుల్లో అంబేద్కర్ సిద్ధాంతాన్ని మరింత మంత్రాలయంలో నియోజకవర్గంలో






ముందుకు తీసుకెళ్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమల, జై భీమ్ ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా నాయకులు ప్రశాంత్ కుమార్, సత్యన్న, రత్నం, మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి సంఘటి యోహాను, మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాటి అనీల్ కుమార్,మారెప్ప జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్, కోసిగి, మంత్రాలయం, కౌతాళం, ఎమ్మిగనూరు, ఆదోని,సూగురు వగరూరు వీ తిమ్మాపురం చెట్నపల్లి, రచ్చుమరి, చిలకలదోన, చట్నాపల్లి, బూదూరు, కళ్ళు దేవకుంట, తదితర జై భీమ్ ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సూర్య న్యూస్ ప్రతినిధికి
# గిరిజనేతరుడు బెదిరింపు...?

**నా పై వార్త రాస్తావా..నీ అంతు చూస్తా...!**

**పాడేరు నవంబర్ 26సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో ఉన్న చింతల వీధి పంచాయతీ లో జరుగుతున్న భూ దందాలాపై



సూర్య దినపత్రిక వరుస కథనాలు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం గిరిజనేతరులతో బేరసారాలు అనే శీర్షికతో ప్రచురితం చేసినా విషయం పాఠకులకు తెలిసిందే...!దీని జిర్ణించుకొలేని గిరిజనేతరుడు అక్రోశానికి లోనై సూర్య న్యూస్ ప్రతినిధి కి ఫోన్ చేసి నాపై, నా వ్యాపార సముదాయం పై ఫోటో పెట్టీ వార్త రాస్తావా....? నీ




అంతు చూస్తా , కేసు పెట్టీ బొక్కలో వేస్తా..? నేనంటే నీకు తెలియక పోవచ్చు...నీ తోటి విలేఖర్లకు (కొంత మంది పేర్లుచెప్పి) అడిగితెలుసుకో... ఏమనుకొంటున్నావు...? అధికారులే ఎం చేయలేరు నేను తలచు కుంటే నిన్ను చుక్కలు చూపిస్తా అంటూ నోటికి వచ్చినట్లు అన్నాడు. నను బెదిరిస్తున్నవా.. అంటే అదే అనుకో ఫోన్లో రికార్డ్ చేసిన పర్వాలేదు.భయపడేది లేదని హడలెత్తించాడు.అంటే నిజాన్ని నిర్భయంగా స్వేచ్ఛగా వార్తలు రాస్తే ఇటువంటి లుచ్చ గాళ్ళు బెదిరింపులకు భయపడి సమాజానికి తప్పులు ఎత్తి చూపేది ఎవరు...? జర్నలిస్టు లాపై బెదిరింపులకు, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటే తప్ప వీరి ఆగడాలు అదుపులో రాదు...సమాజ శ్రేయస్సు కోరే జర్నలిస్టు మిత్రులకు అండదండలు వుండాలని కోరుతున్నాము.

## దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ ఆయుష్ యాప్ ఆవిష్కరణ

**కాకినాడ బ్యూరో నవంబర్ 26సూర్య న్యూస్** దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ అనే ఆయుష్ మొబైల్ యాప్ ను కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు.



ధన్వంతరి జయంతి నాడు అనగా అక్టోబరు 24న ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రారభించబడినది. ఆ రోజు ఈ యాప్ నిర్దిష్ట సమయములో పూర్తి చేయాలని నిర్ణయించారు. భారతదేశ పౌరులందరికి ఈ యాప్ ఒక నెల రోజులు వరకు అనగా 26 నవంబరు నుండి 25 డిసెంబరు వరకు అందుబాటులో వుంటుంది ఈ యాప్ ను కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు ఆవిష్కరించారు. ఆయన కాకినాడ మొదటి పౌరునిగా ఇందులో నమోదు చేయటం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యుప్ ద్వారా ప్రతి పౌరుని యొక్క శారీరక మానసిక మరియు ఆరోగ్యం యొక్క సమాచారం పొందుపరచి ఉంటుందన్నారు.ఈ అవకాశం ప్రతి పౌరుడు ఆయుష్ డిపార్టమెంట్ ఆయుర్వేద వైద్యులు మరియు వైద్యుల వద్ద నమొదు చేయించుకోవలెనని సూచించారు. ఈ ప్రక్రియు ఒక వ్యక్తికి కనీసం 36నిముషాలు సమయం పడుతుందన్నారు.ఈ యాప్ నందు ఇటువంటి సముచారము ఉండటం వలన ప్రతి పౌరుని యొక్క ప్రక్కతిని అనుసరించి వాళ్ళు పాటించవలసిన దినచర్య మరియు ఋుతుచర్య వారి రిజిస్టర్డ్ ఫోన్ నంబర్లకు సముచారము ప్రభుత్వం ద్వారా ఎప్పటిప్పుడు మెసేజీల రూపంలో పంపటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయం వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డా.నీరజ (విరవాడ),డా.రేణు క(జగ్గంపేట),డా.సయ్యద్ అలీ, డా.విజయలక్ష్మి(గొల్లల మామిడాడ),శ్రీనివాస్, ఆయుర్వేద శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయులందరికి
# సమాన హక్కులు కల్పించిన సుదినం

**ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు ఉదయభాను**



**జగ్గయ్యపేట నవంబర్ 26 సూర్యన్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జనసేన నాయకులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుందని, దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం ద్వారా మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలుస్తుందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.

# రాయదుర్గానికి సీఎం రాక

**రాయదుర్గం నవంబర్ 26 సూర్య న్యూస్ :** బొమ్మనహాల మండలంలోని నేమకల్లు గ్రామానికి టిడిపి అధినేత సీఎం చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్నారని ప్రభుత్వ విప్




కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, 30 తారీఖున నేమకల గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్ట మొదటిసారిగా రాయదుర్గానికి విచ్చేసినందుకు చాలా సంతోషమన్నారు 2014 - 19 సంవత్సరంలో కుప్పం కంటే ఎక్కువ నిధులు రాయదుర్గాన్ని కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. వెనుకబడి ప్రాంతం అవడంతో అభివృద్ధి బాటలో నడిపేందుకే రాయదుర్గాన్ని విచ్చేస్తున్నట్లు ప్రభుత్వ వైపు కాల్వ పేర్కొన్నారు . సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి ప్రజల జీవన ప్రమాణ మెరుగుదలకు, ఉపాధి అవకాశాలను పెంచడానికి, గతంలో చెప్పిన విధంగా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని సంకల్పంతోనే ముఖ్యమంత్రి పర్యటనను సద్వినియోగం చేసుకుంటానని ప్రభుత్వ కాలవ శ్రీనివాసులు తెలిపారు.

## ఘనంగా నాయి బ్రాహ్మణ కార్తీక మాస...
# వనభోజన మహోత్సవ కార్యక్రమం

**కర్నూలు, నవంబర్ 26, సూర్య న్యూస్ :** నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వెంగన్న బావి సమీపం



నందు 18వ కార్తీక మాస వన భోజన మహోత్సవము జరిగినది. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు స్వామి చంద్రుడు అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ లెక్చరర్ వెంకటేశ్వర్లు ఎస్పీ మద్దయ్య ఎల్ఐసి ముఖ్య అతిథులుగా హాజరైనారు నిరంతరంగా కొనసాగిస్తున్నారు కార్తీక మాస వనభోజనం గత 18 సంవత్సరాలుగా వనభోజన కార్యక్రమంను నిరంతరంగా కొనసాగిస్తూ ముందుకు పోతున్న సంఘ సభ్యులను అభినందించారు. నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి పటిష్టమైన నాయకత్వం ఉందని తెలియజేశారు నగరంలో ఎలాంటి సమస్య వచ్చినా దాని పరిష్కారానికి తామంతా అండగా ఉంటామని తెలియజేశారు. నగర అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి కార్యవర్గ సభ్యులు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సంఘానికి సేవలు చేస్తున్న పొదుపు సంస్థ కార్యకర్తలకు 35 మందికి వెండి బిళ్ళలు బహుమతి ప్రధానం చేశారు 2024 పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు



సాధించిన 40 మంది విద్యార్థిని విద్యార్థులకు వారికి చదువుకు సంబంధించిన బుక్స్ ను ప్రధాన కార్యదర్శి మల్లికార్జున చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. 2024 సంవత్సరం నీట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశ్వ భారతి మెడికల్ కళాశాల నందు సీటు సంపాదించిన కుమారి మమతకు 8000 రూపాయల బుక్స్ ను ఆమె చదువుకు సంబంధించిన బుక్స్ ను పంపిణీ చేయడం జరిగినది. నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. నగర కన్వీనర్ స్వామి చంద్రుడు మాట్లాడుతూ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసి వారికి విద్యను అందించవలసిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుల పైన ఉందని తెలియజేశారు. ఈసమావేశంలో 30 వేల రూపాయల బుక్స్‌కు బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్త్రీలు పురుషులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ భోజన కార్యక్రమం దిగ్విజయం చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 1500 మంది నాయి బ్రాహ్మణులు



పాల్గొన్నారు. 1. ప్రముఖ నాదస్వర డోలు కచేరి బృందం తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి ప్రదర్శన అందించారు 2. మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది 3. ఆటల పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది 4 చిన్నారులు ఆటల పోటీలు డాన్సులు అందర్నీ బాగా ఆకట్టుకున్నాయి. ఈ వనభోజనా కార్యక్ర మానికి తమ వంతుగా సహాయ సహకారాలు విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ముని స్వామి మంగయ్య కింగ్స్ ప్రసాద్ అడ్వకేట్ బాలసుబ్రమణ్యం వేణు రాజ్ కుమార్ బిట్టు సురేష్ సిమ్లా వెంకటేశ్వర్లు రజనీకాంత్ రంగస్వామి రఘు నేతాజీ శీను జగదీష్, కృష్ణ శంకర్ రమేష్ మధు కుమార్ చిన్నయ్య వెంకటస్వామి పెద్ద లక్ష్మయ్య తదితర సంఘ పెద్దలు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ సీజ్




**ఆత్రేయపురం నవంబర్ 26సూర్య న్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారిపై పోలీసులు కేసునమోదు చేసారు. ఎస్సై ఎస్ రాము తెలిపిన వివరాలు ప్రకారం మండలం తాడిపూడి గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారంతో లారీ పట్టుకుని పరిశీలించగా వారి వద్ద ఎటువంటి అనుమతులు లేవని. 6 యూనిట్ల ఇసుకని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

**కంటి చూపు లేకపోతే జీవితం వృధా :డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు**

**పామిడి నవంబర్ 26సూర్య న్యూస్** నిరుపేద ప్రజల కోసం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పామిడి పట్టణంలో వాసవి కళ్యాణ మండపం నందు శంకరనంద




హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు అందులో వైద్య పరీక్షలు దాదాపు 150 మంది చికిత్స చేయించుకోగా అందులో 62 మంది ఆపరేషన్ కొరకు ఎంపికయ్యారు అనంతరం లైన్స్ క్లబ్ పామిడి వ్యవస్థాపకుడు డాక్టర్ తిరుపతి నాయుడు బెంగళూరు వైద్య కంటి ఆసుపత్రి డాక్టర్ నిపుణులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎన్నో ఉచిత సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండటం చాలా సంతోషకరమైన విషయం అందులో కూడా మేము లైఫ్ క్లబ్ మెంబర్గా ఉండటం మేము గత జన్మలో చేసుకున్న పుణ్యమే అన్నారు ఎందుకంటే ఎంతోమందికి వైద్యం చేయించడానికి డబ్బులు లేక తల్లిదండ్రులు పిల్లలకు వృద్ధులకు చాలామంది ఇబ్బందులు గమనించిన లైన్స్ క్లబ్ వారు ఉచితంగా వైద్య శిబిరాలు ప్రజల కోసం నిర్వహించడం చాలా సంతోషం అందులో కూడా మేము డాక్టర్లు వృత్తిలో ఉంటూ ఎంతోమందికి మేలు చేయాలన్న ఉద్దేశంతోనే లైన్స్ క్లబ్బులో మేము కూడా ఉండటం చాలా గర్వకారణం ఎందుకంటే మానవజన్మలో కంటి చూపు లేకపోతే ఎవరికైనా మానవ జన్మ వృధా అలాంటి వారికి కంటి చూపు ఇచ్చి మరో జన్మ సృష్టించుతున్నటువంటి లైన్స్ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు వచ్చిన ప్రతి ఒక్కరికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతు కూడా కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ,రఘునందన్ ,డాక్టర్ మురళి , శ్రీనివాసులు ,సురేష్ ,బెంగళూరు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 75వ భారత రాజ్యాంగ దినోత్సవం మరియు
# బాలల దినోత్సవం

**దేవరపల్లి నవంబర్ 26సూర్య న్యూస్ :** బి హెచ్ ఎస్ ఆర్ వి ఎల్ ఎం డిగ్రీ కాలేజ్ %ఒ% ఆనంది ఎడ్యుకేషనల్ జూనియర్ కాలేజ్ 75వ భారత రాజ్యాంగ 75వ స్వాతంత్ర




దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆనంది ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యం విక్రమ్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండల సభ్యులు ఐ వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి రాజ్యాంగ విశిష్టతను అంబేద్కర్ కృషిని రాజ్యాంగం కల్పించిన హక్కులను మరియు విలువలను మరియు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది మరి ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ దొడ్డిగర్ల



సువర్ణ రాజు విద్యార్థులకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అయినా ఆనంద్ ప్రసాద్ రాజ్యాంగ ఆవశ్యకత విశిష్టత విద్యార్థికి తెలియజేయడం జరిగింది పి హెచ్ ఎస్ ఆర్ ఎల్ మా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ బిడియన్ కుమార్ రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను అంబేద్కర్ కృషి ని విద్యార్థులు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాజ్యాంగం యొక్క ఆవశ్యకత అంబేద్కర్ కృషిని సరళవిద్యార్థులకు ప్రసంగించడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎంజి ప్రియాంక మేడం అదేవిధంగా కంప్యూటర్ అధ్యాపకులు బి కిరణ్ కుమార్ అదేవిధంగా కరిష్మా అనూష నాగేశ్వరావు తదితరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సచివలయ ఎ ఎన్ ఎం లు ఏ శాఖలో పని చేయాలో అర్థం కావడం లేదని
# జీవో ఎంఎస్ నెంబర్ 124 అమలు చేయలని
# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి

**పాడేరు నవంబర్ 26 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలో సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమాల్ భాషా కి కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారికితో మాట్లాడుతూ... సచివాలయంలో మేమంతా వైద్య ఆరోగ్య శాఖ లో నియమితులు అయినప్పటికీ ఇటు వైద్య ఆరోగ్యశాఖ అటు పంచాయతీ రాజ్ శాఖ రెండు శాఖల మధ్య వర్క్ ఒత్తిడితో సతమత అవుతు నలిగిపోతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు.ఉన్నతాధికారులు జీవో నెంబర్ 124 జారీ చేసి సచివాలయ హెల్త్ సెక్రటరీ అందరు కూడా ఆరోగ్య శాఖ పరిధిలోనే పనిచేయాలని ఆదేశాలు ఇచ్చిన్నప్పటికీ ఎంపీడీ వోలు వాటిని అమలు పరచకుండా మా శాఖ పరిధిలో జీతాలు చెల్లిస్తున్నాం కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ విధులతో పాటు మా శాఖలోని కార్యక్రమాలు కూడా చేయాల్సిందేనని పట్టుపడుతున్నారని, ఒకే రోజు రెండు శాఖల అధికారులు



పనులకు పిలుస్తున్నారని రెండు శాఖల పనితీరు ఒకరోజు చేయడం సాధ్యం కావడం లేదని కావున దయచేసి మేము ఏ శాఖ పరిధిలో పని చేయాలో అధికారులు తేల్చి చెప్పాలని అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇచ్చిన పనులు చేయకపోతే డ్యూటీ సర్టిఫికేట్ ఇవ్వడం లేదని, ఎంపీడీవోలు చెప్పిన పని చేయకపోతే జీతాలు చెల్లించమని అంటున్నారని, ఇది చాలా గందరగోళ పరిస్థితుల్లో సచివాలయం హెల్త్ సెక్రటరీలు విధులు నిర్వహిస్తూ మానసిక శోభకు గురి అవుతున్నామని, కావున అధికారులు ఇచ్చిన ఆదేశాలను అమలు చేసే లాగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు ఎం వి వి ఎస్ కుమారి, మండల అధ్యక్షులు కె.సుశీల, పుష్పవతి, రాజేశ్వరి గౌరవ అధ్యక్షులు శెట్టి. నాగరాజు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ నాయకులు కె లక్ష్మణరావు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**నంద్యాల డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి**


**నంద్యాల టౌన్ నవంబర్ 26 సూర్య న్యూస్** ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే సంవిధాన్ దివస్ అని



కూడా అంటారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా నంద్యాల ఎస్ డి పి ఓ కార్యాలయం నందు భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ ప్రాశస్త్యానికి ప్రచారం కల్పించడం, దానిపట్ల పౌరుల్లో అవగాహనను మరింతగా పెంచడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగా సంస్థలలో రాజ్యాంగ ప్రాశస్త్యానికి ప్రచారం కల్పించడం, దానిపట్ల అందరికీ అవగాహనను మరింతగా పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చెయ్యడం జరుగుతుందని, చట్టాన్ని అమలు చేసే అధికారులుగా, ఈ విలువలను సమర్థించడం మరియు ప్రతి పౌరుడు సురక్షితంగా, గౌరవంగా మరియు సాధికారతతో ఉన్నట్లుగా భావించడం అందరి కర్తవ్యం. వివక్ష లేదా అన్యాయానికి భయపడకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందే వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన భారతదేశంలో ఎన్నో కులాలు, మతాలు ఉన్న అందరినీ ఒక్క తాటిపై తీసుకువచ్చి దేశం మొత్తం గర్వించి అనుసరించే విదంగా మన రాజ్యాంగం ఉందని, ప్రపంచ దేశాలు మొత్తం తల ఎత్తుకుని చూసే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్యంగా ఏర్పడి ముందడుగు వేసి మన భారతదేశం ఇలా నడుచుకోవడానికి ప్రధాన కారణమైన రాజ్యాంగాన్ని భారత పార్లమెంట్ ఆమోదించబడి నేటికి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్నదుకు గర్విస్తున్నానని తెలియజేశారు. అనంతరం సిబ్బందిచే భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నిబీ ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ఆరాధనల స్వాతంత్ర్యాన్నిబీ అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికిబీ, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికిబీ మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని ప్రతిజ్ఞ చేయించారు.

## ధన్వంతరి జయంతి పురస్కరించుకొని
# ప్రత్యేక పూజలతో పాటు హోమం

**గుంతకల్లు నవంబర్ 26 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు 28.11.24 ఉ.9 గం.లకు గురువారం ధన్వంతరి హోమం జరుగును కావున






భక్తులు ప్రజలు ఆరోగ్య సంబంధించిన బాధలన్నీ తొలగించుకోవాలని కోరుకునే వారందరూ పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ తరఫున తెలియచేశారు. ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి మాట్లాడుతూ ఎంతో విశిష్టత అయినటువంటి శ్రీ మహావిష్ణువు యొక్క 21 అవతారాల్లో ధన్వంతరి 1 దేవతలు రాక్షసులు అమృతం కొరకు క్షీరసాగరాన్ని మదించినప్పుడు ముందుగా హాలాహలం రాగా పరమశివుడు ఆ విషయంను మింగి కంటంలో ఉంచుకున్నాడు ఆ తర్వాత కామధేను ఐరావతం వచ్చేశ్రమం ఆవిర్భవించాయి. తరువాత క్షీరసాగరం నుండి లక్ష్మీదేవి ఆవిర్భవించి శ్రీమహావిష్ణువు చేరింది క్షీరసాగర మదనంలో ఆఖరిగా శ్రీమహావిష్ణువు ధన్వంతరి అవతారంలో పాల సముద్రం నుండి అమృత కలశంను చేతితో పట్టుకుని ఆవిర్భవించారు. ఈ ధన్వంతరి అవతారమే ఆయుర్వేద వైద్యానికి పితామహుడు అని చెబుతారు ఈ విధంగా శ్రీమహావిష్ణువు ధరించిన ధన్వంతరి అవతారంను పూజించడం వల్ల ధన్వంతరి మహామంత్రంను ప్రతిరోజు పట్టించడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్యాలు కూడా తొలగిపోయి ఆయువు ఆరోగ్యం కలుగుతుందని పురాణాల ద్వారా తెలుస్తోంది కావున ప్రజలందరూ బాగుండాలని మంచి ఉద్దేశంతో వ్యవస్థాపకులు ధర్మకర్త అయినటువంటి తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు ఈ పుణ్యకార్యాలను చేస్తున్నారు. అందరూ ఇది మహోత్తర ధనవంతురి హోమంలో పాల్గొని కోరుచున్నామనీ తెలియచేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆశ్రమ నందు అన్న ప్రసాద వితరణ జరిగినవి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి, రాకేష్ స్వామి ,మారుతీ ,ప్రసాద్ స్వామి, శివ రత్న మురళి తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**పామిడి నవంబర్ 26 సూర్య న్యూస్** పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఆధ్వర్యంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం



వేడుక సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ నవంబర్ 26వ తారీకు 75 వ రాజ్యాంగ అవతరణ దినోత్సవం గతం నుంచి పోరాడి కొంతమంది మహానుభావులు చేసిన పుణ్యమే ఈరోజు మనం రాజ్యాంగంలో ఉండి మన స్వతంత్రంగా మన బతకగలుగుతున్నామంటే అప్పటిలోనే మన కోసం ఆలోచించేసి రాజ్యాంగం రచించిన మహానుభావులు ఎందరో ఉన్నారు, అందులో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం మెంబర్గా ఉండటమేగా ఎన్నో అవగాహన చట్టాలు తీసుకొచ్చారు రాజ్యాంగం వచ్చిన వలన విద్య ఉద్యోగాలు సంపాదనలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వచ్చాయి మనం కూడా మనము ఉన్నతమైన స్థాయిలో ఉన్నాము మన కోసం వచ్చే ఎవరైనా పేదలకు గాని రైతులకు గాని ఉచితంగా సేవ చేస్తే మనకు మన రాబోయే రోజుల పిల్లలు కూడా మంచిగా అనుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి సర్వేర్ మురళి ,విఆర్వోలు తాసిల్దార్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ కార్తీక మాస వనభోజన కార్యక్రమం

**నంద్యాల టౌన్ నవంబర్ 26 సూర్య న్యూస్** స్థానిక నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ డివిజన్ పంచాయతీ ఆఫీసర్ ఊడుమాల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, విజయలక్ష్మి మరియు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులచే కార్తీక మాస పూజలు, శివపార్వతులకు అభిషేకం, ఉసిరి చెట్టు పూజ, ధన్వంతరి పూజ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా నాదస్వరం, డోలు, సన్నాయి బృందం వారిచే కార్యక్రమం మరియు సభలో ఆశీనులైన వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరించడం జరిగినది. ఈ కార్తిక వన భోజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ప్రముఖ న్యాయవాది,ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ టి.తులసిరెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ప్రముఖ న్యాయవాది,టిడిపి రాష్ట్ర సెక్రెటరీ వెదుర్ల రామచంద్రరావు, టూ టౌన్ సిఐ ఇస్మాయిల్, ఆలయ చైర్మన్ ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు, గుంతనాల నాగలక్ష్మమ్మ, నాగేశ్వరరావు సర్పంచ్, టిడిపి విశ్వనగర్ 17వ వార్డు ఇంచార్జ్ యం.రామద్దయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు మనీయర్ ఖలీల్, వైసిపి విశ్వనగర్ 17వ వార్డు కౌన్సిలర్ యం.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొని ప్రారంభించడం జరిగింది.శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజనం సందర్భంగా మంత్రి ఫారుక్ మాట్లాడుతూ ఈరోజు నంద్యాలలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కార్తిక వన భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, నాయి బ్రాహ్మణలకు చాలా సమస్యలు ఉన్నాయని





వాటిని పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. అలాగే నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రతి సంవత్సరం ఇలాగే కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటు న్నానని తెలియజేశారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం స్టేట్ బ్యాంక్ కాలనీ నంద్యాలలో వెలసిన దేవస్థానానికి తన వంతు సహాయంగా ముందుగా దేవస్థానానికి కావలసిన రస్తా తదుపరి కళ్యాణ మండపం తదితర వసతి కార్యక్రమాలకు సహాయం అందిస్తానని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్ శ్రీత్యాగరాజ స్వామి దేవస్థానానికి కావలసిన రాస్తా, తదుపరి కళ్యాణ మండపం తదితర వసతి కార్యక్రమాలకు సహాయం అందిస్తానని భరోసానివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన నాయి బ్రాహ్మణ బంధుమిత్రులకు, భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన విశిష్ట అతిధులందరిని శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడమే కాకుండా అక్కడికి విచ్చేసిన నాయి బ్రాహ్మణల కుటుంబాల పిల్లలు చదువులలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన చిన్నారులందరికీ ఘనంగా సన్మానం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు యం.వెంకటసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ చిందుకూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం సుబ్బరాయుడు, ట్రెజరర్, యం.రామ మద్దయ్య, సెక్రటరీ కానాల శేఖర్, దేవస్థాన అభివృద్ధి కమిటీ సోమన్న, జానకిరామ్, వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం, ఏ.ఈ.మద్దిలేటి సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ట్రెజరర్ నాగపుల్లయ్య, పరదేశి సుబ్బయ్య జర్నలిస్ట్, ఎం.నాగరాజు నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నూనెపల్లె వారు, జిల్లెళ్ల రామ్ పుల్లయ్య, తిరుపతయ్య, శ్రీనివాసులు విశ్వనగర్, ఆత్మకూరు రామకృష్ణ తదితర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా...
# రైతు కార్మిక సంఘాలు నిరసన


**పాడేరు నవంబర్ 26సూర్య న్యూస్:** దేశవ్యాప్తంగా రైతు కార్మిక సంఘాలు సంయుక్తంగా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేసేందుకు గాను




పిలుపునిచ్చాయి. అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టరేట్ ఎదుట రైతు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు, ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఆదివాసి కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు జి.చినబాబు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి ముచ్చటగా అధికారం చేపట్టిన కార్మికుల పట్ల, రైతులు పట్ల పాత విధానాలే అవలంబిస్తూ కార్మికులకు రైతులకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ, రైతులకు గిట్టుబాటు ధర వంటి అంశాలు తీవ్రంగా పట్టిపీడిస్తున్నాయని అన్నారు, గిరిజన ప్రాంతంలో కాఫీ రైతులు పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని, బకాయి పడ్డ ప్రోత్సాహం నిధులు కోట్ల రూపాయలు బకాయిలు పెడుతున్నారని , ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల అందరిని రెగ్యులర్ చేయాలని ,ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐ టి డి ఏ పనిచేస్తున్న డైలీ వెజ్ కార్మికులకు కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, కేంద్రం ప్రకటించిన కనీస వేతన చట్ట ప్రకారం రూ 26,000/- వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ హాస్టల్స్ లోను, గురుకులాల్లో పనిచేస్తున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం విఫలం అవుతుందని అన్నారు. గ్రామ వార్డు వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు, గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చి పదివేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఐటిడిఏ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాఫీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి.లక్కు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సుందర్రావు, గ్రామ వాలంటీర్లు యూనియన్ నాయకులు సురేష్, ఏఐటియుసి జిల్లా కన్వీనర్ అమర్, రాజబాబు, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అన్నపూర్ణ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసమ్మ, పద్మ, సరస్వతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# కాలువ సర్పంచ్ గా నడిపి లక్ష్మన్న

**పామిడి నవంబర్ 26 సూర్య న్యూస్** మండల పరిధిలో అన్నంపల్లి గ్రామ కాలవ సర్పంచ్ గా ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం మరియు మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం అనంపల్లి గ్రామ కాలవ సర్పంచ్ గా నడిపి లక్ష్మన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు




అనంతరం నడిపి లక్ష్మన్న మాట్లాడుతూ నాపై నమ్మకాన్ని ఉంచి కాలువ సర్పంచు ఏకగ్రీవంగా ఎందుకు ఉన్నందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికీ న్యాయం చేస్తానన్నారు ఎందుకంటే గుమ్మను రు జయరాం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎంతోమంది బడుగు బలహీనవర్గాలకు పదవులు చూపించి అందరి అభిమానం పొందుతూ ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల...
# పరిష్కారానికి కృషి చేస్తా..

**ఎన్టీఆర్ జిల్లా జనసేన జిల్లా అధ్యక్షుడు ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్26 సూర్యన్యూస్** రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ సంఘానికి నూతనంగా ఎన్నికైన నాయకులకు ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ వేదికకు అధ్యక్షుడిగా ఎన్నికైన ముత్యాల శేషు, ప్రధాన కార్యదర్శి టి రవిచంద్ర



రెడ్డి, కోశాధికారి బుంగ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఉదాయేశ్వరరావు మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రటరీలు సామినేని ఉదయభానును విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీలర్ సంఘ నాయకులు ముత్యాల శేషు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ల ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల రాష్ట్ర డీలర్లు అందరూ కలిసి అన్ని సంఘాల సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి మూడు కోట్ల 20 లక్షల రూపాయలు ఇచ్చామని చెప్పారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్లు చాలా కీలకమైన పాత్ర పోషిస్తారని వారి పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల నుంచి రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికీ కందిపప్పు, పంచదార కూడా సరఫరా చేస్తున్నారని వాటిని సమర్థంగా ప్రజలకు అందెలాగా డీలర్లందరూ కృషి చేయాలని సూచించారు. ఉదయభానును కలిసిన వారిలో గుంటూరు, బాపట్ల, ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, కృష్ణ, ఎన్టీఆర్ తదితర జిల్లాల నాయకులు ఉన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

**రాయదుర్గం నవంబర్ 26 సూర్య న్యూస్ :** రాజనీతి శాస్త్ర విభాగం జాతీయ సేవా పథక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు, మంగళవారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు, విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచంలో ఏ దేశానికి లేని అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన సొంతమని రాజ్యాంగ విలువలు విద్యార్థినీ విద్యార్థులు అందిపుచ్చుకొని బాధ్యతగా జీవించాలని, అంబేద్కర్ -స్ఫూర్తిగా స్వీకరించాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయదుర్గం మున్సిపాలిటీ కమిషనర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచనలో అంబేద్కర్ విశేష కృషి ఉందని 1947 నాటి పరిస్థితులను అనుసరించి మరియు భవిష్య భారత పరిస్థితిని చక్కగా దర్శించి భారత రాజ్యాంగం రచింపబడినదని. నా దృష్టిలో మన రాజ్యాంగం ఒక అద్భుతం అని, విద్యార్థులు రాజ్యాంగ విలువలను కాపాడుతూ బాధ్యత కలిగిన పౌరులుగా రాణించాలని పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర





అధ్యాపకులు బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రజలందరికి న్యాయం, సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం మొదలైన అంశాలు ఉన్నాయని దానికి విరుద్ధంగా పరిపాలన అనేది జరగకూడదన్న విషయాన్ని విద్యార్థిని, విద్యార్థులు గమనించాలని రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని దానికి అనుగుణంగా నడుచుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్యం అనేది మనగలుగుతుందని తెలియజేశారు. భారతదేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్క భారతీయుని పైన ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ విలువలను అవగాహన కలిగించే విధంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అతిథి, కళాశాల పూర్వ విద్యార్థి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఈశ్వర్, అధ్యాపకులు డా కే లక్ష్మీనారాయణ,పరీషా పిర్దోష్, బాల నరసింహులు, పాలరాజు, మల్లికార్జున, వినోద్, లీలావతి, నాగమణి ఎన్సిసి సి.టి.ఓ జక్కల కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి. కోదండరాములు, దొడ్డ నాగప్ప ఎన్సిసి క్యాడేట్లు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**కామిత ఫలాలనిచ్చే మాసం కార్తీకమాసం**

**ప్యాపిలి నవంబర్ 26సూర్య న్యూస్** ఇహపర సౌఖ్యాలు ప్రసాదించి, చతుర్విధ పురుషార్థాల సాధనకు, ఉపాసనకు అనుకూల మైన మాసం కార్తీక మాసం అని, ప్రముఖ



ధార్మిక ప్రవచకులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల భాగంగా మొదటి రోజు కార్తీక మాస విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమానికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మన ఆచారాలన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, యం. రామాంజనేయులు, రంగనాథ్, కె. లక్ష్మీ రంగయ్య శెట్టి, అంకాల పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు గోపాల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో
# శాసనసభ్యులు కృష్ణప్రసాద్ సమీక్ష సమావేశం

**తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్26 సూర్య న్యూస్** విజయవాడ గ్రామీణ నీటి సరఫరా విభాగం మరియు పారిశుద్ధ్య నిర్వహణ శాఖ (ఆర్.డబ్ల్యూ.ఎస్ అండ్ శానిటేషన్) అధికారులతో



మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఈ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన కృష్ణాజలాలను మారుమూల గ్రామాలకు సైతం సవ్యంగా సరఫరా చేయాలని ఆదేశించారు. గొల్లపూడికి తాగునీటిని సరఫరా చేసే పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కవులూరు, కట్టుబడిపాలెం, పైడూరుపాడు గ్రామాలకు తాగునీటి పంపిణీని మెరుగుపరచాలని ఆదేశించారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**యాడికి నవంబర్ 26 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవస్వామి గుడి ఎదురుగా రెండవ రోజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల



తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని, ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దానినేని నరసింహచౌదరి, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, చంద్ర, బాలు, ఫైబర్ నెట్ చందు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మైనర్లకు మోటర్ సైకిల్ ఇచ్చి ప్రోత్సహించ వద్దు

**సిఐ.వెంకటేశ్వర్లు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 26 సూర్యన్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాహనాలను సిఐ పి వెంకటేశ్వర్లు ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి మంగళవారం తనిఖీలు



నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేయగా వారిలో అధిక శాతం మైనర్లను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ పి వెంకటేశ్వర్లు మైనర్ల యొక్క తల్లిదండ్రుల యొక్క ఫోన్ నెంబర్లను తీసుకొని వారితో ఖరీదైన మోటర్ వాహనాలను మైనర్లకిచ్చి నడపటానికి ప్రోత్సహించ వద్దని, ప్రమాదవశాత్తు వారికి కాని, వారి వల్ల ఇతరులకు గాని ఏమైన జరిగితే వారి యొక్క బంగారు భవిష్యత్తు పాడౌతుందని, కాబట్టి ఇలాంటి పొరపాటు మరో మారు చేయవద్దని, పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ యస్ఐ ఆర్ శ్రీనివాసరావు, టౌన్ యస్ఐ జి రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి మూలస్తంభం
# భారత రాజ్యాంగం

**:జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు**

**మచిలీపట్నం నవంబర్ 26సూర్య న్యూస్** 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ



రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడిన నవంబర్ 26 వ తేదీని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మనం రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఇది ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతత్వం వంటి మౌలిక విలువలను అమలులోకి తెచ్చేందుకు మార్గదర్శకంగా నిలుస్తోంది. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మానవ సమానత్వానికి, సామాజిక న్యాయానికి చేసిన కృషి అపారమైనది. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయడం దాని విలువలను గౌరవించడం ప్రతి పౌరుని ముఖ్య బాధ్యత. మనం ఒక సమగ్ర సమాజాన్ని నిర్మించడానికి రాజ్యాంగంలోని మార్గదర్శకాలను అనుసరించాలి." అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయములో అధికారులు మరియు సిబ్బందితో ఎస్పీ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విబేధాలు వీడి కలసి కట్టుగా పని చేద్దాం

**టీడిపి,జనసేన నేతలు వైకుంఠం శివప్రసాద్, జనసేన తెర్నేకల్లు వెంకప్ప**

**కర్నూలు బ్యూరో నవంబర్ 26 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని టీడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు.మంగళవారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గకేంద్ర పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వాల్మీకి కురువ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన జనసేన నాయకులూ ఉదయ్,మంజునాథ్ ల సన్మాన కార్యక్రమం జనసేన మీడియా కో ఆర్డినేటర్ బోయ రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా టీడిపి, జనసేన నేతలు వైకుంఠం శివప్రసాద్, జనసేన తెర్నేకల్లువెంకప్ప మాట్లాడుతూ నియోజకవర్గం లో వర్గ వివిధ రకాల కారణంగా కూటమి అభ్యర్థి ఓటమి పాలయ్యారన్నారు . విబేధాలు,వర్గాలు పక్కన పెట్టి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు కలిసికట్టుగా నియోజ కవర్గ అభివృద్ధి కోసం పని చేద్దామని వారు పిలుపునిచ్చారు. విరుపాక్షి జాక్ పాట్ ఎమ్మెల్యే అన్నారు . అవగాహన లేకుండా జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువగా మీడియాలో మాట్లాడుతు న్నారని ఆరోపించారు..కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు





వివరించి అవి అమ లయ్యేలా చూస్తే ప్రజలు మన వెంటే ఉంటారన్నారు.అభివృద్ధి కోసం పని చేద్దామని వారు పిలుపునిచ్చారు.అలా కాకుండా ఎన్నో ఏళ్లుగా మిడ్ డే మిల్స్ నిర్వహిస్తున్న భర్త లేని మహిళను తొలగించాలని చూడటం అన్యాయం అన్నారు..చదువుకునే పిల్లలు ఉన్నా కనికరం లేకుండా అధికారం అడ్డుపెట్టుకుని ఇలా అధికార దుర్వినియో గానికి పాల్పడటం ఎంత వరకు సమంజసం అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కి సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారాన్నారు .పార్టీ లో మహిళలకు కూడా పెద్ద పీట వేస్తామన్నారు..ఆలూరు నియోజవర్గం నుంచి వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌గా బుజ్జమ్మకు కురువ,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ లుగా ఉదయ్, మంజునాథ్ లు నియామకం అవ్వడం అభినందనీయమన్నా రు. కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కురువ జయరాం,హలహర్వి జడ్పీటీసీ కురువ లింగప్ప, టీడిపి నాయకులు బెంగళూర్ కిషోర్, బాపురం నాగేంద్ర, బీమప్ప చౌదరి, శీనప్ప ,నాగరాజు, గోవింద్,జనసేన నాయకులు అన్వర్, ఛత్రపతి,శేఖర్,మున్న, హొళగుంద జనసేన అశోక్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా ఓటు వేయండి..

**ఎమ్మెల్సీ అభ్యర్థి పులుగు దీపక్**

**రాజమహేంద్రవరం (సిటీ ) నవంబర్ 26.సూర్య న్యూస్ :** ఉదయ తూర్పుగోదావరి జిల్లా గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులుగు దీపక్ పత్రిక సమావేశంలో బాధ్యతగా ఓటు




వేయడం ద్వారా భవిష్యత్తులో మీ హక్కులు కాపాడబడతాయని గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులుగు దీపక్ పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ ఓటర్ బద్ధకం వదిలి ఓటును వినియోగించుకుని మంచి సమాజ నిర్మాణానికి అవసరమైన అభ్యర్థిని ఎన్నుకోవాలని దీపక్ పిలుపునిచ్చారు. క్వార్టర్ మందు బాటిల్, బిర్యాని ప్యాకెట్ కు ఆశపడి ఓటు వేయవద్దని దీపక్ అన్నారు. బహుమతులకు ఆశపడి ఓటు హక్కును దుర్వినియోగం చేయవద్దన్నారు. దోపిడీ వ్యవస్థనుండి అవినీతి అధికారుల నుండి సమాజాన్ని రక్షించే వారిని ఎన్నుకోవాలి అన్నారు. సమాజాన్ని చదువుకున్న మేధావులు అపహాస్యం చేయవద్దని దీపక్ అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఇంకా ఓటు హక్కు కోసం పోరాడుతున్నాయని మనకున్నటువంటి ఓటు హక్కును స్వార్థంతో మత పిచ్చితో కుల పిచ్చితో అపహాస్యం చేయటం తగదు అన్నారు.

# శ్రీరంగపట్నం చెరువులో స్థానానికి దిగిన రాపెటి శ్రీను గల్లంతు

**ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి**

**గాలింపు చర్యలు దగ్గరుండి పర్యవేక్షణ**

**తూర్పుగోదావరి /కోరుకొండ నవంబర్ 26 సూర్య న్యూస్:** శ్రీరంగపట్నం గ్రామ మధ్యలో ఉన్న చెరువులో స్థానానికి దిగిన రాపెటి శ్రీను (42 సంవత్సరాలు) అనే వ్యక్తి ఈత రాక






మునిగిపోవడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం స్థానికులతో మాట్లాడి సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరసాపురం గ్రామంలో కోనేరు గట్టు వద్ద శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి
# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**నర్సాపురం గ్రామానికి 25,000 వేల రూపాయలు విరాళం ప్రకటన**

**విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 26 సూర్య న్యూస్:** మన ధర్మాన్ని పరిరక్షించుకోవడం కోసం హిందువులందరూ ఐక్యంగా ఉండాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో కొత్తవీధి



కోనేరు గట్టు వద్ద శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూర్ణ కలశంతో ఎదురొచ్చి, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో కంబాల శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం, జగ్గంపేట రాజానగరం మూడు నియోజకవర్గ పరిధిలో దాదాపు 100 గ్రామాలలోని 150 ఆలయాల అభివృద్ధికి 4 నుంచి 5 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందనని తెలిపారు. అన్న, తమ్ముళ్ల కలిసి ఉంటున్న భారతీయుల మధ్య చిచ్చుపెట్టి విడదీయడానికి కొంతమంది దుర్మార్గులు ప్రయత్నాలు చేస్తున్నారని, హిందువులందరూ కలిసికట్టుగా ఉండి, ఇటువంటి చర్యలను ఎదుర్కోవలని పిలుపునిచ్చారు. పేదలకు ఉచిత వైద్య పరీక్షలు, ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ, ఏ ఆధారం లేని మహిళలకు ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ, అతి తక్కువ ఫీజుతో చిన్నారులకు కూచిపూడి నృత్యం, సంగీతం క్లాసులు నేర్పించడం, దేవాలయకు ధూప, దీపా నైవేద్యాలు పంపిణీ, వంటి 12 రకాల ఉచిత సేవలను తమ రామసేన సంస్థ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మహిళలలో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో 50 లక్షల రూపాయల వ్యయంతో బంగారు వరలక్ష్మి కానుక చేపట్టి, లక్కీడ్రాలో గెలుపొందిన వారికి ఒక గ్రామ్ బంగారు వరలక్ష్మి రూప్ ను ఉచితంగా అందజేశామన్నారు. మనం చేస్తున్న ప్రతి పూజ కార్యక్రమం శాస్త్రీయతకు సంబంధించినదని తెలిపారు. తాను ఏ మతానికి వ్యతిరేకం కాదని, అన్ని మతాలను గౌరవిస్తానని అన్నారు. మన భారతీయ సంస్కృతిని విదేశీయులు సైతం ఆచరిస్తున్నారని, కానీ మన సంస్కృతి గొప్పతనాన్ని మనం తెలుసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేను ప్రజలకు సేవ చేయడానికి, హిందూ ధర్మాన్ని కాపాడటం కోసం త్వరలో భారతీయ జనతా పార్టీలో చేరుతున్నానే తప్ప, డప్పు సంపాదన, ఆస్తులు కూడబెట్టుకోవడం కోసమో రాజకీయాల్లోకి వెళ్ళటం లేదని పేర్కొన్నారు. రాబోయే కాలంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సాపురం గ్రామానికి 25,000 వేల రూపాయలను కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ డబ్బుని గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ దాతలు తోట సత్యనారాయణ, శ్రీమతి కుమారి, వెంకట రామకృష్ణ శ్రీమతి సురేఖ, పాండవులు శ్రీమతి లక్ష్మీపార్వతి, ఆలయ కమిటీ సభ్యులు రాయిపాటి సత్తిబాబు, తాతారావు, పెద్దిపాటి భీమరాజు, వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది లంక పరివాహక ప్రాంతాలలో
# ప్రత్యేక టీముల ద్వారా దాడులు

**12000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం**

**డ్రోన్ల సహాయంతో జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో నేర నియంత్రణకు**



**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 26 సూర్య న్యూస్:** గోదావరి నది లంక పరివాహక ప్రాంతాలలో ప్రత్యేక టీముల ద్వారా దాడులు నిర్వహించి 12000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగింది. నాటు సారా తయారీ స్థావరాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తాం. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నార్త్ జోన్ ఇంచార్జ్ డి.ఎస్.పి జి. దేవకుమార్ పర్యవేక్షణలో, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్ సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్ డి. రామ్ కుమార్ మరియు సీతానగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక టీములుగా ఏర్పడి, సీతానగరం మండలం ములకల లంక గ్రామ లంకల్లో డ్రోన్ కెమెరాలు ఉపయోగించి వాటి సాయంతో నాటు సారా తయారీ స్థావరాలను గుర్తించి, ఆ స్థావరాలు వద్ద సారా తయారి కోసం నిలవ ఉంచిన సుమారు 12000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేసినారు. మరియు సారా తయారు ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు మరియు కట్టెలును కాల్చి వేసి పొయ్యిలను ధ్వంసం చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపేందుకుగాను డ్రోన్ల సహాయంతో ప్రత్యేక నిఘా పెట్టామని, నాటు సారా తయారీ స్థావరాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తామని, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రైతులు పంటలు భీమా ప్రీమియం చేసుకోవాలి

**మండలం వ్యవసాయ అధికారి శివ శంకర్**

**హలహర్వి నవంబర్ 26 సూర్య న్యూస్ :** రైతులు రబీ సీజన్లో వేసిన శెనగ ,జోన్న పంటలు భీమా ప్రీమియం చేసుకోవాలిని మండలం వ్యవసాయ అధికారి శివ శంకర్ అన్నారు. మంగళవారం హలహర్వి




మండలం నిట్రావట్టి, హర్థగేరి గ్రామంలో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జోన్న పంటకు ఏకారకు 297/- రూపాయలు, శెనగ పంటకు ఏకారకు 420/- రైతులు ఖచ్చితంగా భీమా ప్రీమియం చేసుకోవాలిని సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు గురు స్వామి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రెడ్డిగూడెం నవంబర్ 26 సూర్య న్యూస్** భారత రాజ్యాంగం 75వ దినోత్సవం ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏపీ ఎమ్మార్పీఎస్,మాల మహానాడు, గిరిజన,బీసీ,ముస్లిం,క్రిస్టియన్, మైనార్టీ మరియు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, భారత్ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ మల్లాది ప్రసాదరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందించేందుకు రాజ్యాంగం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అన్ని



రాజకీయ పార్టీలు పారదర్శకంగా అమలు చేసి సాంఘిక అసమానతలను తొలగించాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారత పౌరుడు పై ఉందని పేర్కొన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి దాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, బిజెపి పార్టీ అధ్యక్షులు గోపి, జనసేన పార్టీ అధ్యక్షులు కాంతారావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులమూడి రవీందర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షులు బాబురావు, వసంత యువసేన నాయకులు మాతంగి రామారావు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు క్రాంతి బాబు, మణికంఠ, దళిత పెద్దలు చాట్ల ఆదియ్య, పల్లె పాము ప్రభాకర రావు, బీసీ నాయకులు శివ నాగులు, కృష్ణ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.